

మెరుగైన ర్యాంకు లక్ష్యంగా పనిచేయండి

● బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

స్వచ్ఛ సర్వేక్షన్-2024లో మెరుగైన ర్యాంకు లక్ష్యంగా పని చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే శానిటేషన్ అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్-2024లో ఉత్తమ ర్యాంకు సాధనే లక్ష్యంగా శానిటరీ అధికారులకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్-2024కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 54 ఇండికేటర్స్ 166 సబ్ ఇండికేటర్స్ లను లక్ష్యాలుగా సూచించడం జరిగిందని ఇందులో రోజు వారిగా వారంలో చేయాల్సిన కార్యక్రమాలను సూచించడం జరిగిందని, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఈ సమాచారం పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, వారి డివిజన్‌లలో శానిటేషన్‌కు చెందిన అవగాహన ర్యాలీలు, తడి పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాల పై అవగాహన కల్పించడంతో పాటు ఫోటోలు, వీడియోలు తీసుకొని స్వచ్ఛ భారత్ పోర్టల్ లో నమోదు చేసి డాక్యు మెంటేషన్ సమర్పణలు వీలుగా అందుబాటులో ఉంచుకోవాలని, అంతే కాకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ట్విట్టర్ ఫేస్ బుక్ ఇన్‌స్టాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సీఎంహెచ్‌వో, ఎంహెచ్‌ఓ ల సహకారం తో 66 డివిజన్‌ల వ్యాప్తం గా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్‌లు ప్రసన్న రాణి, రవీందర్, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, టీఎంసీ రమేష్, శానిటరీ సూపర్‌వైజర్ లు భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు బీసీలు రాజకీయంగా ఎదగాలి

● బీసీ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి

నవతెలంగాణ-కాశిబుగ్గ



బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీలు రాజకీయాలలో క్రియాశీలకంగా పని చేస్తూ ప్రజాప్రతినిధులుగా రావలసిన అవసరం ఉందని తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కొలిపాక వెంకటస్వామి గెలుపు కోరుతూ బుధవారం కాశిబుగ్గలో సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగికర్ క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ప్రతాపగిరి విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న (టీఎస్ సీపీఎంయూ) అభ్యర్థి కొలిపాక వెంకటస్వామికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్, ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమాలలో పాల్గొన్న వెంకటస్వామి సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి వచ్చారన్నారు. బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వెంకట స్వామికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్ని వర్గాలను కోరారు. ఈసమావేశంలో తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్కం రామ్‌మోహన్, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్, రాష్ట్ర నాయకులు బేతి రాజు, ఏదులాపురం బ్రహ్మచారి, అరికల రవి, అల్లెపు శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో.. యువజన కాంగ్రెస్ కీలకం

నవతెలంగాణ-నర్సంపేట



రాష్ట్ర కాంగ్రెస్‌లో యువజన కాంగ్రెస్ కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18వరకు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓరిసార్ట్ లో నిర్వహించిన మూడురోజుల సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ తనకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, యూత్ కాంగ్రెస్‌లో ఎవరైతే క్రీయాశీలకంగా సమర్ధవంతంగా చురుగ్గా పని చేసిన కార్యకర్తలకు రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్‌లో పని చేసిన వారేనన్నారు. శిబిరానికి పలువురు కాంగ్రెస్ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, శిక్షణలో జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ సురభి దివేదిజీ, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాళీద్ అహ్మద్‌జీ, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డిల , చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్ యువజన కాంగ్రెస్ బ్యాగ్‌లను బహుమతులను అందుకున్నట్లు తెలిపారు. ఈశిక్షణకు పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సందీప్ కృతజ్ఞతలు చెప్పారు.

ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కు పాదం

ఏడు ట్రాక్టర్లు పట్టివేత.. కేసు నమోదు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వారం రోజులుగా పోలీసులు ఎన్నడూ లేని విధంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ప్రత్యేక చర్యలు చేపట్టారు. సీపీ ఆదేశాలతో వర్ధన్నపేట సర్కిల్ పరిధిలో ఎక్కడ ఇసుక ట్రాక్టర్లు నడవ కుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. బుధవారం వర్ధన్నపేట మండలం తండాలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో పూట ఒకటిన్నర రవాణాను అడ్డుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు వర్ధన్నపేట ఎస్సై బి. చందర్ తెలిపారు. ఏడుట్రాక్టర్లను నింపి ఇసుక రవాణ చేస్తున్న వాటిని అడ్డుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎక్కడైనా ఇసుక సమాచారం జరుగుతున్నట్లు తెలిసిన తమ దృష్టికి తేవాలన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 1

వరంగల్

గురువారం | ఫిబ్రవరి 20, 2025 | www.navatelangana.com

ఎమ్మెల్సీ కవితను కలిసిన డివిజన్ నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో బుధవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పార్టీ పరిస్థితిని కవిత అడిగి తెలుసుకున్నట్లు డివిజన్ నాయకులు తెలిపారు. అనంతరం డివిజన్ నాయకులు టిఆర్ఎస్ కార్మిక శాఖ మాజీ అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్, డివిజన్ నాయకులు పత్రి రాజ పోశాలు, పత్రి సుభాష్, మల్లారి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

నర్సంపేటలో.. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎన్నికల ప్రచారం..

నవతెలంగాణ -నర్సంపేట



నల్గొండ-వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. బుధవారం నర్సంపేట పట్టణం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పని చేసిన అనుభవం ఉందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి పాటుపడ్డామన్నారు. మార్చి 30, 2019 నుండి నేటి వరకు నేను ఎమ్మెల్సీ గా ఉన్నానని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రయివేటు ఉద్యోగులకు హెల్త్ కార్డ్, రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ నుండి సహకారం ఉండాలన్నారు. సమష్టి ప్రయోజనం కోసం తాను ముందుంటానని తెలిపారు. నిమ్స్ ఆస్పత్రిలో బాధితులకు రూ.కోటి 20లక్షల ఎల్‌వోసీ ఇప్పించానని, ప్రజా ప్రతినిధులు ఎవరు కూడా ప్రజలను దోచుకోవద్దని తాను భావిస్తున్నానని, ప్రైవేటు ఉద్యోగులు కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానన్నారు. ఉపాధ్యాయుల గొంతుగా గళం వినిపిస్తానన్నారు. సీడీఎఫ్ నిధులను ప్రభుత్వ పాఠశాలకు, కళాశాలకు మాత్రమే ఇచ్చానని తెలిపారు. నా గెలుపు కోసం ప్రయత్నం చేయాలని, మీ హక్కుల కోసం శాసన మండలిలో మాట్లాడతానన్నారు, బ్యాలెట్‌పై సీరియల్ నెం.4 లో ప్రాధాన్యత-1లో ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించాలి



● వామపక్ష, విప్లవ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించాలని వామపక్ష, విప్లవ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం రాచర్ల బాలరాజు అధ్యక్షతన వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు గంగుల దయాకర్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఎంసీపీఐ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఎస్ యుసిఐ నాయకుడు సత్యనారాయణ లు మాట్లాడుతూ పెట్టుబడి దారి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా తయారు చేసిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని 10కమ్యూనిస్టు, విప్లవ పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఎల్ఐసి ని వందశాతం, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ప్రైవేటీపరం చేయడం ఆపాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50% నిధులు పెంచాలని, జిడిపిలో విద్య వైద్య రంగాలకు మూడు శాతం అదనంగా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు పెంచాలని, ఎస్సీ, ఎస్టీ రంగాలకు మహిళ శిశు సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల పై పెంచిన పన్నులు తగ్గించాలని, తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించి, విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ బషీర్, ఆడెపు సదయ్య, పనాస ప్రసాద్, అయిత నగేష్, భవాని, దుర్గయ్య, ఇనుముల శ్రీనివాస్, రంజిత్, గన్నారపు రమేష్, గంగ్రాతి హరిబాబు, ప్రశాంత్, ప్రభాకర్, సమ్మయ్య, మధు, సురేష్, వాణి, ఉదయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలి

● మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా

నవతెలంగాణ-వరంగల్



స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ ఎఫైర్స్ జాయింట్ సెక్రెటరీ రూపామిశ్రా అన్నారు. దేశ వ్యాప్తంగా స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా ఎంపికైన నగరాల మేనేజింగ్ డైరెక్టర్లు, కమిషనర్లు అధికారులతో జాయింట్ సెక్రటరీ బుధవారం దృశ్య మాధ్యమం ద్వారా స్మార్ట్ సిటీ పథకం క్రింద నిధుల కేటాయింపు, వినియోగంపై ఢిల్లీ నుండి సమీక్షించారు. ఈకార్యక్రమంలో వరంగల్ నగరం నుండి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొని స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈసందర్భంగా జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను మార్చి 2025 నాటికి పూర్తిగా వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా కేంద్ర బడ్జెట్

సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ -నర్సంపేట





కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసేలా ఉందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద సీపీఐ (ఎం)ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాల కోసమే తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ ను పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. దేశమంటే మట్టి కాదోయా దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధకరన్నారు. పది సంవత్సరాల నుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ బీజేపీ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ ప్రవేశ పెట్టిందన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించిందన్నారు. 8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని, 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి.. దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీద బాలకృష్ణ, కంది కొండ రాజు, బుర్రి ఆంజనేయులు, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, కార్తీక్ అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిర్నిబావిలో..

ప్రధాని మోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పేదరికాన్ని కాదని, పేదలను నిర్మూలించేలా ఉందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు అన్నారు. బుధవారం దుగ్గొండి మండలం గిర్నిబావిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, అంబానీ, ఆదానీ కనుసైగల్లో బడ్జెట్ తయారు చేసిందన్నారు. కార్పొరేట్‌లకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందన్నారు. కిందటి బడ్జెట్‌తో పోల్చితే రూ.48లక్షల కోట్ల ఉండగా రూ.ఏడు లక్షల కోట్లకు సవిరించారన్నారు. ప్రస్తుతం రూ.50లక్షల కోట్ల బడ్జెట్ గతంతో పోల్చితే ఐదు శాతం పెరిగిందన్నారు. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతంలోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలకు ఏమాత్రం అనుకూలంగా లేదని మరో సారి స్పష్టమైందన్నారు. ఈ వర్గాల కేంద్రీకరణ చేయకుండా ఎన్ని బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా ప్రయోజనం లేదన్నారు. ఉపాధిహామీకి కిందటి బడ్జెట్‌లో రూ.86వేల కోట్ల కేటాయించగా ఈ యేడాది కూడా అంతే కేటాయించడం వల్ల పనిదినాలు ఎలా మెరుగుపడాతాయన్నారు. రూ.2.5లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయని తెలిపారు. కేటాయింపులే కాకుండా రోజువారి వేతనాన్ని కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఆహార భద్రతకు అధిక నిధులను కేటాయించాలని, దేశంలో 24 కోట్ల రేషన్ కార్డుల్లో 84 కోట్ల మంది ఆహార భద్రత మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కిందటి సారి రూ.2.70 లక్షల కోట్లు కేటాయించగా అదికాస్తా ఈ సారి 2.03 కోట్లకు కుదించేశారన్నారు. ఇంతకు మించి కేటాయించలేమని మోడీ సర్కార్ చెప్పడం దుర్మార్గమని విమర్శించారు. ఇలా అయితే పేదరికం లేని భారతాన్ని ఎలా సృష్టించగలుగుతారని ప్రశ్నించారు.ఇది ముమ్మాటికీ ఆదానీ, అంబానీ కాక ఏమవుతుందన్నారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి పేదలకు, రైతులకు, విద్యార్థులకు, కార్మికులకు, యువతకు అనుకూలంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బోళ్ల సాంబయ్య, మండల కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సింహారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, కొంగర నర్సింహాస్వామి, తాళ్లపెల్లి రవి, చల్ల నర్సింహారెడ్డి, కోడెం రమేష్, తాళ్లపెల్లి కమల్, యారా కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మెన్ మనోజ్‌కుమార్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్‌ల చైర్మన్ ల పదవీ కాలం ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా మండల కేంద్రం లోని పర్వత గిరి కి చెందిన పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ కుమార్‌ను బుధవారం డీసీసీబీ బ్యాంకు మేనేజర్ రాజు, ఫిల్డ్ ఆఫీసర్ హరిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం చైర్మన్ మనోజ్ కుమార్ వారిరువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నామినేటెడ్ పదవీ ఇప్పించాలి

● మంత్రి కొండా సురేఖకు వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడుప మహేష్ బుధవారం అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీకి తాను చేసిన సేవలు గుర్తించి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవీ ఇప్పించాలని మంత్రి కొండా సురేఖను కలిసి వినతి పత్రం సమర్పించగా, అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిచెరు రాధాకృష్ణ, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణాను నియంత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ బుధవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణా దారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై సీపీ ఇన్స్‌పెక్టర్ హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో ఉంచు కోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు.

చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన సీపీ

అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ అంబర్ కిషోర్‌ఝా కమిషనర్ తనిఖీ చేశారు. ఈతనిఖీలలో భాగంగా సీపీ ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పని సరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని, నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని సీపీ సూచించారు.

టీకే జీకేఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కమిటీకి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బాలగోయిన రాంబాబులు హాజరయ్యారు. ఈనేపథ్యంలో పర్వతగిరి మండల కమిటీని ఏకగ్రీవంగా సొసైటీల సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బండి సతీష్, ప్రధాన కార్యదర్శిగా గంధం సంపత్‌లు ఎన్నికయ్యారు. వీరిరువురికి వరంగల్ జిల్లా కమిటీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడారు. మండలంలో కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలి

డీఎస్పీ కె.రమేష్

నవతెలంగాణ-వరంగల్

పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని డీఎస్పీ కె.రమేష్ అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా మామునూర్ పోలీసు శిక్షణ కళాశాల లో 256



మంది, ఎఆర్, హెడ్ కానిస్టేబుల్ టూ ఏఆర్ఎస్ ఐ, ప్రమోషన్ కోసం 4 వారాల శిక్షణ ముగింపు కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భంగా కె.రమేష్ శిక్షణార్తులను ఉద్దేశించి, శిక్షణ ద్వారా నేర్చుకున్న పాఠాలు సమర్ధవంతంగా అమలు చేయాలని, విధి నిర్వహణలో భాగంగా పోలీసు శాఖ కు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, వేంకటేశ్వర రావు, పాండు నాయక్, భిక్షపతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, ఆర్ఐ లు చంద్రశేఖర్, నవీన్, కాశీరామ్, మహేష్, పీఆర్ఓ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు పట్టించుకోవట్లేదని ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎదుట బుధవారం మధ్యాహ్నం ఓ మహిళ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన సంగీత, తన భర్త శ్రీనివాస్‌పై భూతగాదా విషయంలో కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా తమపై దాడిచేసి గాయపరిచారని ఈనెల 12న సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు పట్టించుకోకుండా తమపై దాడి చేసిన వారికే వత్తాసు పలుకుతూ మీ వ్యక్తిత్వాలు మంచివికావు మళ్లీ మీరు చెబితే మేము కేసు నమోదు చేయాలా ? అంటూ తమని అవమానించారని ఆరోపిస్తూ వరంగల్ పోలీస్‌కమిషనరేట్ ఎదుట పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించింది. వెంటనే స్పందించిన గేటు దగ్గర ఉన్న పోలీసులు ఆమె ఒంటిపై నీళ్లను చల్లి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న సుబేదారి పోలీసులు వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నట్లు సమాచారం.

ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షునిగా గండి వినయ్

నవతెలంగాణ-కమలాపూర్



ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షునిగా గండి వినయ్‌ను ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ బుధవారం తెలిపారు. కమలాపూర్ మండల మహాసభ సందర్భంగా వినయ్ ఆధ్వర్యంలో జరిగినది ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ హాజరై మండల మహాసభ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి నూతన మండల కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.మండల అధ్యక్షునిగా గండివినయ్, ప్రధాన కార్యదర్శిగా శివతేజ,ఉపాధ్యక్షుడిగా నాగరాజు సహాయ కార్యదర్శిగా రామ్ చరణ్ కమిటీ సభ్యులు అభిషేక్ ,మురళి, అరవింద్, హరీష్, విష్ణు ,వసంత్‌లను ఎన్నుకున్నట్టు తెలిపారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పేకాడుతున్న పలువురిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోతులనడుమ రైతు వేదిక దగ్గరలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా అక్కడ ఏడుగురు పేకాట ఆడుతూ కనిపించారు. అందులో ఆరుగురు వ్యక్తులు దొరికినారు మరోక వ్యక్తి పారిపోయారు. సల్ల రాజు (తోకలపల్లి), పంద్రాలబిక్షపతి (హుజురాబాద్), బండ రాజయ్య (హుజురాబాద్) పల్లెబోయిన రవి (కోతుల నడుమ), కాశరాజు (కోతులనడుమ), కొమ్మరాజు మల్లయ్యలను అరెస్ట్ చేసి వీరి వద్ద నుండి రూ.3070లు నగదు, మూడు సెల్ ఫోన్లు, 1ఆటో, 2 టూ వీలర్స్, పేక ముక్కలు స్వాధీనపరచుకొన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ప్రొబేషనరీ ఎస్ఐ గోవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ విఠల్‌రావు, బుచ్చిలింగం, పీసీ భాస్కర్ రెడ్డి, హెచ్‌సీ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రానికి చెందిన తోర్నే శంకరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న పరామర్శించారు. ఈ పరామర్శలో ఆరె సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టిపల్లి పెళ్లి శివాజీ, రాష్ట్ర నాయ కుడు జండా రాజేష్, నడికుడ ఆరే సంఘం మండల అధ్యక్షుడు లోకటి నగేష్, ఉపాధ్యక్షుడు లోకటి శ్రీనివాస్, రైతు రక్షణ కమిటీ మండల అధ్యక్షుడు వాంకేరాజు, టిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రాకేష్, మోకిడి రాజు మృతుని కుటుంబానికి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన పదవ తరగతి 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, గత నెల 19 తారీఖున న సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ప్రస్తుత పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు క్రీడ దుస్తులు అందించారు. పూర్వ విద్యార్థులు చదువుకునే రోజుల్లో వారికి అటెండర్‌గా సేవ చేసిన సరస్వతికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు మల్లిఖార్జున్, పిటీ రజిత, పూర్వపు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, భేతి రమేష్ , పూర్వ విద్యార్థులు కొక్కరకకొండ రాజు, అశోక్, గోపు మల్లేష్, గుర్రంవేణు, సిరిమళ్ల రాజు, ముల్క రాజు, వాసరి క్రిష్ణ ప్రసాద్, అశోక్, భాస్కర్, రాదారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ-ధర్మసాగర్

ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు అని ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిటిక్ బ్యూరో మాజీ సభ్యులు బొడ్డు ద యాకర్‌మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ దండోరా 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో సహకరించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీలు, వివిధ ప్రజా సంఘాలు, కులసంఘాలు, వివిధపార్టీల నాయకులు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తానని చెప్పడం గర్వించదగ్గ విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతిసాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్,ఎండి శంషుద్దీన్, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు, హనుమకొండ మనోజ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ భాస్కర్, ఎమ్మార్పీఎస్ మండల నాయకు లు చిలుక రాజు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, కొట్టే శంకర్ మండల నాయకులు కొట్టే అబ్బాస్, పుట్ట నరేష్, రిపిక మహేష్,కామపాటి స్వామి, చిలుక అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి రూ.2 లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రానికి చెందిన రాయిల్ల కుమార స్వామి గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు.వారి ఆర్థిక పరిస్థితిని మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ మాజీ ఉపముఖ్యమంత్రి,ఎం.ఎల్.ఏ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి,ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2 లక్షల విలువగల ఎల్‌ఓసి మంజూరు చేపించి, బుధవారం ఎల్‌ఓసి పత్రాన్ని హనుమకొండలోని వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల వెంకటరెడ్డి, ఎండి హఫీజ్, చిలుక విన్నూ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల కుటుంబాలకు తోడు నీడగా ఉంటా : ఎమ్మెలే రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని చౌళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మోరె రాజు తండ్రి ఇటీవల మతి చెందారు. రాజు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బుధవారం పరామర్శించి రాజు తండ్రి మతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడోద్దని అన్నివిధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన కొంపల్లి అశోక్ కుమారుని రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, సోసైటి మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ పరికరాల వాసు, చౌళ్ళపల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మండల నాయకులు హరీష్ , పూజారి ధర్మేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు

- **నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్ అధికారులు**



నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణంలో రోజురోజుకు బహుళ అంతస్తుల నిర్మాణాలు యధేచ్ఛగాసాగుతున్నాయి. ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా అక్రమంగా చేపడుతున్న భవననిర్మాణాలపై చర్యలుచేపట్టడంలో అధికారుల ఉదాసీనవైఖరి తీవ్ర విమర్శలకు తావి స్తోంది. అధికారుల నిర్లక్ష్యం మూలంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రణాళిక అస్తవ్యస్తంగా మారుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణ పరిధిలో వాణిజ్య సముదాయాలు సైతం ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికి వారికి నోటీసులు ఇవ్వడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు దాటవేసే ధోరణి ప్రదర్శిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు.

పెరుగుతున్న బహుళ అంతస్తులు ....

రోజురోజుకు పరకాల పట్టణంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు విచ్చల విడిగా జరుగుతున్నాయి. పట్టణంలోని 4,9,15,19,18 వార్డులలో ఎలాంటి అనుమతులు లేకుండా జీప్లస్3 భవన నిర్మాణాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. సెల్లార్ నిర్మాణాలు లేకున్నప్పటికీ 15వ వార్డు కూరగాయల మార్కెట్ ఏరియాలో సెల్లార్‌తో పాటు జి ప్లస్ త్రీ భవన నిర్మాణం జరుగుతుంది. ఇదేవార్డులో పోస్ట్ ఆఫీస్ వీధిలో జిప్లస్3 భవన నిర్మాణం రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. జయ టాకీస్ రోడ్డు, హుజురాబాద్ రోడ్డులో, రోడ్డుకు షెట్ బ్యాక్ కాకుండా, ఎలాంటి పార్కింగ్ స్థలాన్ని వదలకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. కనీసం ప్రమాదం జరిగితే ఫైర్‌ఇంజన్ సైతం వెళ్లలేని స్థితిలో నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవ హరిస్తున్న తీరుపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు స్తబ్ధుగా ఉండటంపట్ల పట్టణ ప్రజల నుంచి పలురకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

నిబంధనల అమలు ఏది..?

నూతన భవనాలు, బహుళ అంతస్తులు, వాణిజ్యపరమైన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక ప్రకారం నిబంధనలు అమలు చేయాల్సి ఉంటుంది. కొందరికి అనుమతులే లేకపోగా, అనుమతులు ఉన్నవారు సైతం నిబంధనలను పాటించకపోవడం గమనార్హం. బహుళ అంతస్తులు, వ్యాపార సముదాయాలకు పట్టణ ప్రణాళిక ప్రకారం ఫైర్ ఇంజన్ తిరగడానికి రహదారి ఉండాలి, రోడ్డుకు పార్కింగ్ వదిలేసి సెట్ బ్యాక్ చేసి నిర్మాణాలు చేపట్టాలి, ఇలాంటి అనేక నిబంధనలు ఉన్నప్పటికీ పలువురు గహస్తులు రహదారికి ఆనుకొని ప్రహరీలు, గేట్లు, బోర్డు వేస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చూస్తే ప్రజల్లో నెలకొన్న ఊహగానాలకు బలం చేకూరుతోంది.

ఇప్పటికైనా పట్టణంలో జరిగే నిర్మాణాలు పట్టణ ప్రణాళికు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా ఇటీవలే చార్జి తీసుకున్న మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తప్పవు

- **వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

నవతెలంగాణ-కమలాపూర్

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణాను నియత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే కమిషనర్ కమిషనరేట్ పరిధిలోని వాగులను ఆకస్మికంగా సందర్శించారు. బుధవారం కమలాపూర్ పోలీస్ స్టేషన్ అంబాల నేరెళ్ళవాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ హరికృష్ణను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతోపాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు.

చెక్‌పోస్ట్‌తనిఖీ....

అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్



పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్‌పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా పరిశీలించాలని నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలన్నారు.

బస్టాండ్‌లో చోరీలకు పాల్పడుతున్న కిలాడీ దంపతుల అరెస్ట్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రద్దీగా వున్న సమయాల్లో ఒంటరి మహిళలే లక్ష్యంగా చేసుకోని మహిళల మెడల్లో బంగారు అభరణాలు చోరీలకు పాల్పడుతున్న భార్యభర్తలను హనుమకొండ పోలీసులు బుధవారం అరెస్టు చేసారు. ఈ దంపతులను నుండి సుమారు ఏడు లక్షల యాబ్కె వేల రూపాయల విలువగల 80.5 గ్రాముల బంగారు అభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీని చెందిన భార్య, భర్తలు బొంత జ్యోతి (30), బొంత కిషన్ (37) ఇరువురు రోజు వారి కూలీలుగా పనిచేసేవారు. దీని వలన వారికి వచ్చే అదాయం వారి ఇంటి ఖర్చులకు సరిపోకపోవడంతో పాటు, కొద్ది కాలంగా ఇరువురికి ఆరోగ్య సమస్యలు ఎదురుకావడంతో ఖర్చుల నిమిత్తం పరియచస్తుల వద్ద డబ్బును అప్పుగా తీసుకున్నారు. తీసుకున్న అప్పును చెల్లించేందుకు వారికి వచ్చే అదాయం సరిపోక పోవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి ఒత్తిళ్ల రావడం ఈ ఘరానా దంపతులు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ కిలాడీ జంట రద్దీగా వుంటే ఫ్లాట్‌ఫారంపై వున్న బస్సు ఎక్కె ఒంటరి మహిళా ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీ చేసేందుకు ఈ దంపతులు సిద్దపడ్డారు. చోరీలో భాగంగా ఈ ఘరానా దంపతులు పథకం ప్రకారం భర్త ముందుగా రద్దీగా ప్రయాణీకులు ఎక్కేద్వారంలో ఎవరు ఎక్కకుండా బస్సు లోపలికి వెళ్ళేందుకు ఇబ్బంది పడుతున్నట్లుగా ద్వారంలో నిలబడి వుండే సమయంలో నిందితురాలు అయిన భార్య మహిళ మహిళల మెడల్లోని బంగారు అభరణాలు చోరీ చేసి అక్కడి తప్పించుకుని పారిపోయేవారు. ఇదే రీతిలో ఈ దంపతులు ఈనెలలో హనుమకొండ బస్టాండ్‌లో మూడుసార్లు చోరీచేసి బంగారు అభరణాలను వారి ఇంటిలో భద్రపరిచేవారు.

ఈ చోరీలపై ఫిర్యాదులు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టీంను ఏర్పాటు చేసి పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం ఈ కిలాడీ దంపతులు చోరీ సోత్తును హనుమకొండలోని ఏదైనా బంగారు దుకాణంలో అమ్మేందుకు చౌరస్తాకు రావడంతో అక్కడే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు ఈ దంపతులపై అనుమానంతో వారి వద్ద వున్న బ్యాగ్‌ను తనీఖీ చేయగా అందులో బంగారు అభరణాలు గుర్తించిన పోలీసులు వారి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను అంగీకరించారు.

ఈ నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్, అడ్మిన్ ఎస్.ఐ అశోక్, డిటెక్టివ్ ఎస్.ఐ కిషోర్, హెడ్‌కానిస్టేబుళ్ళు రవూఫ్, నారాయణ, కానిస్టేబుళ్ళు మహేష్, వీరన్న, ఆశోక్, భాస్కర్, మహిపాల్‌ను ఏసిపి అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలంలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి నిర్వాహకులకు సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను మండలంలోని మాంచారిపేట శివారులోని కస్తూరి భ గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగ గురుకుల పాఠశాలల్లోని వంట గదిని, చేసిన వంటలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు ఆయన పలు సూచనలు చేశారు. మహత్మ జ్యోతి జాపూలే బాలుర పాఠశాలలో వాటర్ సమస్య ఉందని ప్రిన్సిపాల్ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి దష్టికి తీసుకెళ్లగ స్పందించిన అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి మిషన్ భగీరథ డిఈతో ఫోన్లో మాట్లాడి వాటర్ సమస్యను త్వరగ పరిష్కారించాలని వారిని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతు నిర్వాహకులు విద్యార్థులకు మెను ప్రకారం భోజనం పెట్టాలని ప్రతి రోజు ఫ్రెష్ గ కూరగాయలు తెప్పించి వంట చేయాలని తెలిపారు.



అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆయన వెంట ఆర్టీఓ నారాయణ తహసీల్దార్ సత్యనారాయణ ఎంకెపీ పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాదవి ఉన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫామ్

నవతెలంగాణ-దామెర

అంగన్వాడి సెంటర్లలోని చిన్నారులకు అహల్లాదకరమైన వాతావరణం లో సంపూర్ణ బాల్య అభివృద్ధి అందించడం జరుగుతుందని దామెర సెక్టార్ సూపర్‌వైజర్ రాణి అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ హనుమకొండ జి ల్లా ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్ దామెర సెక్టార్‌లోని దామెర, లేదెళ్ల, సింగరాజు పల్లి, పులుకుర్తి, కొగిల్వాయి, వెంకటాపూర్ గ్రామాలలోని 20 అంగన్‌వాడీ కేంద్రాలలోని 320 మంది 3నుండి 6 ఏళ్ల ప్రీ



స్కూల్ చిన్నారులకి మహిళా శిశుసంక్షేమశాఖ నుండి నూతనంగా రూపొందించిన యూనిఫామ్ అందించడం జరిగినదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దామెర అంగన్వాడి టీచర్స్ వాణి,శోభారాణి, కోమల, రజిత, వనజ, గౌరీ, రమ,ఫాతిమా పుష్పలీల, జయ పాల్గొన్నారు.

అంధకారంలో సమ్మయ్య నగర్ రోడ్డు

- **ఏడాది గడిచినా వెలగని 100 ఫీట్లరోడ్ వీధిలైట్లు**

నవతెలంగాణ-నయీంనగర్



కాజీపేట నుండి యూని వర్సిటీకి వెళ్లే 100 ఫీట్లరోడ్‌లో శ్యామల గార్డెన్ నుండి సమ్మయ్య నగర్ మధ్యలో ఉన్నటువంటి రోడ్డును, వర్షాల వల్ల పలు కాలనీలోకి నీళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో అండర్ డ్రైనేజీ ఏర్పాటుచేసి తిరిగి మరల రోడ్డు వేశారు. ఈ రోడ్డు వేయడానికి దాదాపు మూడేళ్ల పట్టింది. ఈరోడ్డు వేసి ఏడాది గడిచినా కానీ రోడ్డు మధ్యలో స్ట్రీట్ లైట్లును మరిచారు. దీనివల్ల సమ్మయ్య నగర్ , అమరావతి నగర్ ,వివేక్ నగర్, తులసిబార్‌ఏరియా పలు కాలనీలోని ప్రజలు, అటుగా వెళుతున్న పాదాచార్యులు రాత్రిపూట తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి స్ట్రీట్ లైన్ ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

వెంటనే లైట్లు ఏర్పాటు చేయాలి : గొడుగు వెంకట్,

తెలంగాణ మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



అండర్ డ్రైనేజీ పనుల వల్ల దాదాపు రెండు మూడు సంవత్సరాలు ఇబ్బంది పడ్డాము. ఇప్పుడు సంవత్సరం నుండి స్ట్రీట్ లైట్ లేక రాత్రిపూట రోడ్డు మీద నడవాలన్నా, వెళ్లాలన్న చానా ఇబ్బంది పడుతున్నాము ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి త్వరితగతిన స్ట్రీట్ లైన్ ఏర్పాటు చేయాలి.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



నవతెలంగాణ -ఎల్కతుర్తి

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని మండలంలోని, దామెర, చింతలపల్లి, సూరారం, ఎలుకతుర్తి, ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. దామర గ్రామస్తులు బైకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆరెకులసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుఖినే సంతాజీ, మాట్లాడుతూ ఆరెకుల ఆరాధ్య దైవ సమానులు మహారాష్ట్ర కుంబి కులంలో జన్మించి స్వసక్తితో మారాట సామ్రాజ్యం స్థాపించి, దేశంలోని బహుజనులకు చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మండల కేంద్రంలోని ఆరెకులస్తుల మండల అధ్యక్షులు కుడితాడి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా నిర్వహించారు. అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దేశంలోని రైతులు స్త్రీలు, ఉన్నత వర్గాలు, నిమ్నవర్గాలను భాగస్వామ్యం చేసి, ఆదర్శ బహుజన రాజ్యం స్థాపించిన యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. చిన్నతనంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, వారికి చరమ గీతం పాడి భారతదేశంలో మరాఠా సామ్రాజ్యం స్థాపించి, స్త్రీని గౌరవించి హిందూధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆరె సంఘం మండల అధ్యక్షుడు కుడితాడు రాజు, జిల్లా నాయకులు, హింగే భాస్కర్, సుక్కిన సుధాకర్ రావు, హంబీర్ శ్రీనివాస్, హింగే రవీందర్, వరికల కృష్ణ, కదం రాజు, రాజేశ్వరరావు, కృష్ణ గోలి రాజేశ్వర్ రావు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ బక్కి, రవీందర్ రెడ్డి, రాజేందర్, బిక్షపతి, రమేష్,హింగేశ్రీకాంత్, రమేష్ బాబు, సురేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నడికుడలో...



నడికూడ : మండల కేంద్రంలో ఆరే సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు ఏండిగా నాగేష్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షుడు లోకెటి నాగేష్ పాల్గొని ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి కేక్‌కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరితో పాటు గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహలరావు, గ్రామ కమిటీ మెంబర్స్, గ్రామ పెద్దలు, గౌరవ అధ్యక్షులు కుడ్లరవి, ఉపాధ్యక్షులు లోకటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుడ్ల యుగేందర్, వాంకే రాజయ్య, కుడ్ల సంజీవరావు, ఇరువాలా కృష్ణకాంత్, చల్లన్న, దిలీప్, వంకే రాజు, మోగిడి రాజు, కుడ్ల రాము, కుడ్లఅర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : దేశభక్తికి ,దైవభక్తి, ధైర్యానికి మారుపేరు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ శత్రు రాజ్యాలను ఓడించి సుభిక్షంగా పరిపాలించిన మహావ్యక్తి అని కొనియాడారు. ఆయన చేసిన వీరోచిత పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. అదేవిధంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్‌లోని ఛత్రపతి శివాజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కక్కెర్ల రాజు గౌడ్, ఆత్మకూరు మాజీ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, ఉప్పనూతల శ్రీనివాస్, హరీష్, కోరమండల చంద్రారెడ్డి, మత్స్య శాఖ చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, చిమ్మని దేవరాజ్, బహుజన వాదులు పెరుమండ్ల శ్రీనివాస్, బొట్ల రాకేష్ పాల్గొన్నారు. మండలంలోని పెంచికలపేటలో ఛత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న కృష్ణ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సురక్ష వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వారి ద్వారా రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పుగల్ల శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, సముద్రాల రవి, గుండె కృష్ణంరాజు, బలంతుల రాజు, అల్లి మహేందర్, మంగరాజు, కందగట్ల రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు.



పలుగులలో రెండోరోజు పెద్దపులి కలకలం

- లారీ డ్రైవర్ల కనిపించిన పులి



నవతెలంగాణ-కాళేశ్వరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామం శివారులో రెండో రోజు పెద్ద పులి కనిపించింది. గ్రామ శివారులో ఉన్నా ఇసుక క్వారీలో వెళ్తుంటే అక్కడే ఉన్న లారీ డ్రైవర్లు చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి అటవీశాఖ పరిశీలచేసి పాదముద్రలు గుర్తించారు. అనంతరం అటవిశాఖ అధికారులు మాట్లాడుతూ... పెద్దపులి గ్రామ శివారులో సంచరిస్తున్నందున గ్రామ ప్రజలు వివిధ గ్రామ ప్రజలు అడవిలోకిగాని, ఇతర ప్రదేశంలోకి వెళ్లకూడదని సూచించారు. పెద్దపులి ఏ టైంలో ఏం చేస్తాదో ఎవరికి తెలియకపోవడంతో సూచనలు చేశారు.

న్యాయ కళాశాల కోసం ఉద్యమించాలి

గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

నవతెలంగాణ-వెంకటాపురం



భద్రాచలం కేంద్రంగా న్యాయకళాశాల ఏర్పాటుకు ఉద్యమించాలని జీ.ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పునేం సాయి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోజరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మార్చి 9న వెంకటాపురం మండల కేంద్రం కాపేడ్ గ్రౌండ్‌లో ఆదివాసి న్యాయ నిపుణులు, ఆదివాసీ సంఘాల సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్, బొచ్చ నరసింహారావు, కాక శేఖర్,జయబాబు,కారం రాజబాబు,పర్శిక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బయటపడ్డ బండారం...

చీదరించుకుంటున్న జనం..

జిల్లాలో దుమారం రేపిన 'నవ తెలంగాణ' కథనం

నవతెలంగాణ-కాళేశ్వరం

వారిద్దరు మాజీ ప్రజాప్రతినిధులు... ఊరు బాగు కోసం ప్రజలు ఓటు వేసి ఎన్నుకుంటే... ప్రజలనే వెన్నుపోటు పొడిచిన ఘనులు... ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా రూ.4 లక్షలు కాజేసిన వారి బండారంను 'నవ తెలంగాణ' బుధవారం బయటపెట్టింది. వీరి బాగోతం అన్ని ఊళ్లకు పాకింది.



ఒవ్వ... ఇసుక కాంట్రాక్టర్ గుడి కోసం ఇచ్చిన సొమ్మునే గుటకాయ స్వాహా చేశారంటే...మరి ఐదేళ్ల గ్రామ పంచాయతీ అభివద్ధికి వచ్చిన నిధులు ఇంకెన్ని కాజేశారో అంటూ చర్చ మొదలైంది. ఈ వ్యవహారం కాస్త రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెవిన కూడా పడినట్లు సమాచారం అందింది. మహదేవపూర్ మండలం పూసుకుపల్లి గ్రామ శివారు ఇసుక క్వారీకి చెందిన కాంట్రాక్టర్ గతంలో గ్రామ అభివద్ధి కోసం రూ.4లక్షలు ఇవ్వగా, వాటితో ఊళ్లో గుడి కడుదామని చెప్పిన మాజీ సర్పంచ్ భర్త, మాజీ ఉపసర్పంచ్‌లు ఇద్దరు కలిసి ఆ సొమ్మును తమ సొంత అవసరాలకు వాడుకున్నారు. ఇప్పుడు గ్రామస్థులకు అనుమానం వచ్చి ఇంకెప్పుడు గుడి కడుతారని అడిగితే... సదరు కాంట్రాక్టర్ ఊరి కోసం కాదు..మాకు గిఫ్ట్ గా ఇచ్చాడని బాజాప్తుగా చెప్పడం, ఆ వ్యవహారంను నవ తెలంగాణ బయట పెట్టడం మండలంలో దుమారం రేపుతున్నది. గుడి సొమ్మును వారి వద్ద నుంచి రికవరి చేసి గ్రామస్తులకు అప్పజెప్పాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. సదరు మాజీ ప్రజాప్రతినిధుల భాగోతం.. జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నథ అధికారుల దష్టి కి వెళ్ళింది.. దీనిమీద చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అంతేగాక అటు ఎన్నికల సంఘంను పక్కదోవ పట్టించి ఓసీ వర్గానికి చెందిన సదరు నాయకుడు బీసీ కులం సర్టిఫికెట్తో ఎన్నికల్లో పోటీ చేసి ఐదేళ్ల పదవి అనుభవించిన వ్యవహారం కూడా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. చిలికి చిలికి గాలివానగా మారిన ఈ వ్యవహారం ముగింపు ఏలా ఉంటుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

గడ్డి మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మండల వ్యవసాయ అధికారి శ్రీజ

ఎరువుల దుకాణం, ఎండిన పొలంలో పరిశీలన

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులు ప్రయివేటు ఎరువుల దుకాణాల్లో మందులు, విత్తనాలు కొనుగోలు చేస్తే వెంటనే బిల్లులు తీసుకొని వాటిని అప్రమత్తంగా ఉంచాలని మండల వ్యవసాయ అధికారి శ్రీజ సూచించారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన శ్రీ సాయిరాం ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణ యజమాని శ్రీనివాస్ అదే గ్రామానికి చెందిన మేనం మొగిలి అనే రైతుకు ఇటీవల(1.20)వరి పంటకి నిషేధిత గడ్డి మందు విక్రయించాడని ఆగడ్డి మందు స్ప్రే చేయడం వల్ల తన పొలం అంతా చనిపోయిందనే సమాచారం మేరకు బుధవారం మండల వ్యవసాయ అధికారి శ్రీజ గడ్డి మందు స్ప్రే చేసిన మేనం మొగిలి వరి పొలాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు వరి పంటకి స్ప్రే చేసిన ,విల్ సూపర్ పినాక్స్ ప్రొప్ పి ఇత్యాల్, గడ్డి మందును పరిశీలించ్చినట్లుగా తెలిపారు. మందు అమ్మిన శ్రీసాయిరాం ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాన్ని తనిఖీ చేసి ఏవైనా నిషేధిత గడ్డి మందులు ఉన్నాయా, బిల్ బుక్స్ తదితవి తనిఖీ చేయడం జరిగిందన్నారు.గడ్డి మందు సిఫార్సు చేసిన మోతాదు కంటే ఎక్కువ మోతాదులో స్ప్రే చేస్తే, పంటకి నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. రైతు జాగ్రత్తగా ఉండాలని, పురుగుమందుల డీలర్లు రైతు కొనుగోలు చేసిన ఎరువులకు బిల్స్ ఇవ్వాలని, ఎవరైనా అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల క్లస్టర్ ఏఈఓ పథ్వీరాజ్,రైతులు పాల్గొన్నారు.



కోటగుళ్లలో 'కేడీసీ' విద్యార్థుల బృందం పరిశోధన

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోట గుళ్లలో హనుమకొండకు చెందిన కాకతీయ డిగ్రీ కళాశాల బందం విద్యార్థులు బుధవారం పరిశోధన నిర్వహించారు. కోటగుళ్లు సందర్శించిన వారు కోటగుళ్లు ఆలయ నిర్మాణం, ఆలయం నిర్మించిన టెక్నాలజీ వి ధానంపై పరిశోధన చేపట్టారు. హనుమకొండ చెందిన ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల జిజ్ఞాస ప్రాజెక్టుకు ఎంపిక కాగా ప్రాజెక్టు పరిశోధనపై హిస్టరీ లెక్చరర్ సమ్మయ్య ఆధ్వర్యంలో విద్యా ర్థులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశోధన చేపట్టారు. కాకతీయులు నిర్మించిన కోటగుళ్లతో పాటు రేగొండ మండలంలోని పాండవుల గుట్టలు పరిశోధించి కోటగుళ్ల పాండవుల గుట్ట చరిత్రను మార్చి 5వ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సెమినార్‌లో వివరించనున్నారు. పరిశోధనకు వచ్చిన కేడీసీ విద్యార్థుల బందాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రాహుల్, అఖిల్, రాహుల్, రవీందర్ పాల్గొన్నారు.



ఉరేసుకుని సింగరేణి ఉద్యోగి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

ఉద్యోగం చేయడానికి ఆరోగ్యం సహకరించట్లేదని రామప్ప కాలనీకి చెందిన గసిగంటి తిరుపతి అనే సింగరేణి ఉద్యోగి మనస్థాపంతో మంగళవారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడి తండ్రి సింగరేణి ఉద్యోగానికి మెడికల్ అన్ ఫిట్ కాగా తన చిన్న కొడుకు అయిన గసిగంటి తిరుపతికి డిపెండెంట్ ప్రకారం సింగరేణిలో ఉంద్యోగం వచ్చింది. ప్రస్తుతం తన చిన్న కొడుకు 8 ఇన్ క్లైన్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తూ, రామప్ప కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో పలుమార్లు సింగరేణి ఉద్యోగం చేయడానికి అనారోగ్య కారణాల వల్ల తన శరీరం సహకరించట్లేదని తన భార్య మౌనికతో చెప్పేవాడు. మంగళవారం రాత్రి జీవితం మీద విరక్తి చెంది క్షణికావేశంలో ఇంట్లోనే ఫ్యాన్‌కి లుంగీతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

21న ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-కోల్ బెల్ట్

రేపు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి సిఈ ఆర్ క్లబ్ (అంబేద్కర్‌స్టేడియం)లో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడునని భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాతా ఆయుర్వేదిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో డాక్టర్ విశ్వనాథ్ మహర్షి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, సింగరేణి ఉద్యోగులు, కుటుంబీకులు, పట్టణ ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేడారంలో ఘనంగా తిరుగువారం పండుగ

ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ కుంభమేళాగా మినీ జాతర ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అత్యంత ఘనంగా ఈ సంవత్సరం నిర్వహించిన విషయం తెలిసిందే. మేడారం మినీ జాతర ముగిసిన తర్వాత బుధవారం జాతరలో భాగంగా సమ్మక్క-సారలమ్మ పూజారులు తిరుగువారం పండుగను ఘనంగా నిర్వహించారు. పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, మహిళలు, ఆడబిడ్డలు పెద్ద మొత్తంలో కదిలి మంగళహారతులులతో ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో గద్దెల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు సతీమణి భారతి ఆధ్వర్యంలో మేడారంలో మహిళలు గుడి ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించి పూజలు చేశారు. ఇక ఈ సంవత్సరం మేడారం మినీ జాతరకు సంబంధించిన కీలక ఘట్టం ముగిసిందన్నారు. కాగా మేడారంలో వలే కన్నెపల్లి, బయ్యక్కపేట్ గ్రామాలలో కూడ ఆదివాసి పూజారులు తమ గిరిజన సాంప్రదాయాల ప్రకారం సమ్మక్క సారలమ్మ గద్దెలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నేడు సమ్మక్క సారలమ్మ గద్దెల చుట్టూ ఏర్పాటుచేసిన రక్షణ గ్రిల్స్‌కు తాళం వేస్తారు. ఇక నేడు తిరుగువారం పండుగ కాబట్టి మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.





పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు

మినీ మేడారం జాతర ముగిసి బుధవారం తిరుగువారం పండగ జరగనున్నందున, భక్తులు అధిక సంఖ్య పాల్గొని వనదేవతలను దర్శించుకున్నారు. ఇలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సీఐ రవీందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు పగడ్బందీ చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని చర్యలు చేపట్టారు.

పర్యాటక పటంలో కోటగుళ్లకు ప్రత్యేక స్థానం

రాబోయే రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కోటగుళ్లలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ల ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

కోటగుళ్లకు పర్యాటక పటంలో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గండ్ర కోటగుళ్లను సందర్శించి మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శివకాల్యాణ మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం అర్చకులు జూలపల్లి నాగ రాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని చారిత్రాత్మక దేవాలయాలను పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కోటగుళ్లకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, జిల్లాలోనే ముఖ్య మైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. శివరాత్రి మహోత్సవాలకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణగౌడ్ ఆరుముల్ల ఎల్లస్వామి, సల్వాది సురేష్, దూడపాక పున్నమ్ కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

వేసవిలో మంచినీరు, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం అవసరమైన ఏర్పాట్లు చేయు చర్యలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో. మిషన్ భగీరథ, విద్యుత్, ఎంపిడిఓలు, ఎంపిఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మంచినీటి సరఫరా పరిస్థితిని ఎంపిడివోలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ పైపులైన్లను క్రమం తప్పకుండా పరిశీలించి, ఎక్కడైనా మరమ్మతుల అవసరం ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. గ్రామ, పట్టణాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నా ప్రత్యామ్నయంగా సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ సమస్య వస్తే రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన 1912 కాల్ సెంటర్‌కు ఫోన్ చేయాలని, ఆ ఫిర్యాదు జిల్లాకు చేరుతుందని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ఫీడర్ వారిగా విద్యుత్ వినియోగం వివరాలు నమోదు చేయాలని సూచించారు. వేసవి ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. గత సంవత్సరంలో సమస్య వచ్చిన గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సమస్య వస్తే ప్రత్యామ్నయంగా ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. మంచినీటి వధాను అరికట్టేందుకు సమయ పాలన పాటించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ సీఈ మల్సూర్ నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, డిపిఓ నారాయణ రావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, విద్యుత్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మహా శివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావు

నవతెలంగాణ-ములుగు

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం సంపత్‌రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్‌ల ఏర్పాటు, ఫైర్‌ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వ హించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూ చించారు. జాతరకు వచ్చే భక్తుల సంఖ్య దీష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రామప్పకు వచ్చే అన్ని రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నిబంధనల మేరకే ఇసుక తరలించాలి

ఇసుక అక్రమ రవాణాపై నిరంతర పర్యవేక్షణ

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

వే బ్రిడ్జిని అకస్మాత్తుగా ఏఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-ములుగు

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదేశించారు. బుధవారం ఎటూర్ నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి వే బ్రిడ్జి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో నుండి వచ్చే ఇసుక నిల్వలపై ఆరా తీసి, ఇసుక లారీల వే బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. వే బ్రిడ్జి వద్ద పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన,అధిక లోడ్ ఉన్న ఇసుక లారీలకు తక్కువ లోడింగ్ చూపిస్తూ బిల్లులు ఇచ్చి విక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమార్కులు ఎవరైనా జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వ హించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి తనిఖీలో, ఏటూరు నాగారం సీఐ ఏ. శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్, మంగపేట ఎస్సై టివిఆర్ సూరి పాల్గొన్నారు.



సుడిబాకలో హైనా కలకలం

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని సుడిబాక అటవీ ప్రాంతంలో హైనా సంచారం గిరిజన వాసులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. సుడిబాక తొగు సమీపంలో శుక్రు అనే రైతు మొక్కజొన్న వ్యవసాయం చేస్తున్నాడు. బుధవారం రాత్రి సమయంలో కోతుల బారినుండి రక్షించుకునేందుకు మొక్కజొన్న పంటకు కాపలాగా కుక్కను ఉంచాడు. ఉదయం పంట చేలో కుక్క మృతి చెందడంతో చుట్టుపక్కల వెరే జంతువు సంచరించిన ఆనవాళ్లు కనిపించాయి. సమాచారం అటవీశాఖ అధికారులకు అందించారు. పరిశీలించిన అటవీశాఖ శిక్షన్ అధికారి దేవా పాదముద్రల ఆధారంగా అవి హైనా విగా గుర్తించారు. అడవిలోకి ఒంటరిగా వెళ్లొద్దని సూచించారు.

కోతుల బెడద నుండి గ్రామస్తులను కాపాడాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కోతుల బెడద నుండి గ్రామస్తులను ప్రభుత్వమే కాపాడాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పసర సుందరయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కోతులు వన్య ప్రాణులు అయినందున అటవీ శాఖ ఆధ్వర్యంలో కోతులను పట్టి అడవులకు తరలించాల్సిన బాధ్యత అటవీశాఖ అధికారులపై ఉందని అన్నారు. గ్రామంలో నానాటికి కోతుల బాధ అధికమైందని ప్రతిరోజు కొంత మంది కోతుల బారినపడి గాయపడి చికిత్స పొందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రస్తుతం గ్రామాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యలను కోతుల బాధ కూడా ఒకటి అని అన్నారు. దీనికి త్వరలో శాశ్వత పరిష్కారం కనుగొనకపోతే ముందు ముందు చాలా మంది కోతుల వారిన పడి గాయాల పాలై ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కోతుల సమస్య పరిష్కారం కోసం పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. అడవులలో జామాయిల్ చెట్లకు బదులుగా ఆధ్వర్యంలో మారేడు నేరేడు వంటి పండ్ల చెట్లను నాటితే కోతులకు ఆహారం దొరుకుతుందని అన్నారు. త్వరలోనే కోతుల సమస్య పరిష్కారం కోరుతూ ధర్నాలు రాస్తారోకో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బందెల అరుణ కుటుంబానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బందుల అరుణ కుటుంబానికి సూర్య అందించిన ఆర్థిక సహాయాన్ని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయితేజ ఆధ్వర్యంలో అరుణ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ అరుణ కుటుంబ స్థితిగతులను సూర్యకు వివరించిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించారని, ఏ కుటుంబం ఆపదలో ఉన్న సూర్య ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



యువత శివాజీ ఆశయాలను కొనసాగించాలి

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

నవతెలంగాణ -ములుగు

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండలంలోని మహ్మద్ గౌస్ పల్లిలో ఆరె కులస్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చత్రపతి శివాజీ భారతదేశాన మరఠ సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొఘల్ సామ్రాజ్యాన్ని, ఎదిరించి మరఠవీరుడుగా పేరుగాంచి, స్త్రీని గౌరవించి హిందూ ధర్మా నికి వన్నె తెచ్చిన ధీరుడని కొనియాడారు. యువత శివాజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడుతల రమేష్,సురవు యువరాజు, తిప్పారాపు కిషన్ రావు, ఇరువల యుగేందర్,వజ్జిరి చందు, బాసిడి తిరుపతి ,సురవు రాజన్న, వజ్జిరి నాగరాజు, నేపాల్ పాల్గొన్నారు.



సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అమ్జద్‌పాషా

నవతెలంగాణ-ములుగు

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా జిల్లాలోని రైతుల వద్ద మిగిలి ఉన్న పత్తి పంటను వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్‌పాషా డిమాండ్ చేశారు. బుధవారం అంజద్ పాషా మాట్లాడుతూ ములుగు జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కనుక ములుగు జిల్లాలో పత్తి పంట లేటుగా కాపు దశలోకి రావడం జరిగిందనీ, ఈ జిల్లాలో సుమారు 15000 ఎకరాల్లో పత్తి పంట సాగు అయిందన్నారు. సీసీఐ కొనుగోలు సాంకేతిక కారణాలతో బంద్ కావడం మూలంగా అమాయక రైతులు ఆర్థిక బలహీనలతో తక్కువ ధరకే స్థానిక వ్యాపారస్తులకు అమ్ముకోవడం మూలంగా మద్దతు ధర రాక అప్పుల పాలవుతున్నారన్నారనీ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ను ములుగు జిల్లాలో ఫిబ్రవరి నెల పూర్తి వరకు కొనుగోలు జరిగేటట్లుగా వెంటనే ప్రారంభించే విధంగా జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేనిచో రైతాంగమున సమీకరించి ఆందోళన పోరాటాలను చేస్తామని హెచ్చరించారు.



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ములుగు

విద్యాహక్కు చట్టం,బాల్య వివాహ నిరోధక చట్టాల,బాలకర్మికుల చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బుదవారం గోవిందరావుపేట మండలం ప్రాజెక్టునగర్ గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, ఆస్థిహక్కు చట్టం గురించి, పోక్సో చట్టం గురించి,పిల్లలు బాధ్యతయుతంగా గౌరవ మర్యాదలతో మెలగాలని, ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్,ఏజిపి బాలుగు చంద్రయ్య,ప్రధానోపాధ్యాయులు ఏ. చేరాలు, పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుచుకోవాలని మొక్కులు

నవతెలంగాణ-రేగొండ

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిక మెజార్టీ స్థానాలు గెలుచుకోవాలని మండలంలోని పెద్దంపల్లి మాజీ సర్పంచ్ పసుల ప్రియాంక రత్నాకర్ మేడారం సమ్మక్క-సారలమ్మకు బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. పెద్దంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పసుల ప్రియాంక రత్నాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. యశ్వంతాపూర్ వాగును ఆయన బుధవారం డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి సందర్శించి, ఆకస్మిక తనిఖీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదన్నారు. ఇసుక,వాగుల్లోని ఒండ్రుమట్టి తరలింపును అరికట్టేందుకువాగుల్లోకి వెళ్ళేదారుల్లో ట్రెంచ్‌లు తవ్వి ట్రాక్టర్లు వెళ్లకుండా కట్టడిచేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. రఘునాథపల్లి మండలం, కోమల్ల టోల్‌గేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించి, కట్టుదిట్టమైన నిఘాతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం రఘునాథపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తు లను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈతనిఖీల్లో కలెక్టర్ వెంటఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు సాగు నీటిని అందించాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయన్న

నవతెలంగాణ-జఫర్‌గడ్



రైతులు పండించే ప్రతి పంటకు సాగునీరు అందించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయన్న పేర్కొన్నారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 2వ మండలమహాసభ పెండ్యాల సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయన్న పాల్గొని మండలంలో గోదావరి జలాలతో రైతులకు యాసంగి పంటలకు నీటిని అందించి ఆదుకోవాలన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు ఇచ్చినా హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రైతుల పాలిట శాపంగా మారినా చట్టాలను రద్దుచేసి రైతులకు అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పినా మోడీ ప్రభుత్వం పరోక్షంగా రైతులకు వ్యవ సాయానికి దూరం చేసే కుట్రలు పన్నుతుందన్నారు.

మండలంలో ఉప్పుగళ్ళ రిజర్వాయర్ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీటిని అందిస్తామని చెప్పినా పాలకులు కూసినా మాటలు నీటి మాటలు అయ్యాయాని వాటిని అమలు చేయడంలో ఎందుకు వెనకబడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సోమయ్య జిల్లా నాయకులు చంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి జువారి.రమేష్, యాకుబ్ పాషా, బుల్లె దూడయ్య, మంద.బుచ్చయ్య ,సాయిలు, సతీష్ ,పెద్దరాజు, మధు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా యాకుబ్ పాషా, ఉపాధ్యక్షులుగా మంద.బుచ్చయ్య ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల సమ్మయ్య, సహాయకార్యదర్శులుగా బుల్లె దూడయ్య, ఎర్రం.యాదగిరి, కోశాధికారిగా గడ్డి పెద్దిరాజు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ,వీరితో పాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు

గీత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-పాలకుర్తి

గీతా కార్మికుల అభ్యున్నతి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గౌడజన హక్కులపోరాట సమితి (మోకుదెబ్బ) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలను పరిష్కరించివారికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, పులి గణేష్‌గౌడ్, కారుపోతుల శ్రీనివాస్‌గౌడ్, నారగోనిఎల్లయ్య గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ ఈరెంటి సాయికృష్ణ, సంఘీ వెంకన్నయాదవ్, పెనుగొండరమేష్, కమ్మగాని పరమేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహన మెకానిక్ కర్ణకంటి రాజేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో దాతల సహకారంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ మతుని కుటుంబానికి అండగా నిలిచింది. యాట మల్లేష్ సహకారంతో బుధవారం 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశామని ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ప్రతినిధులు వర్రె కుమారస్వామి తోపాటు మతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని సాగరంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు జరిపారు. ఆరె క్షతియ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లోనే నాగేశ్వరరావు, మో రే శ్రీనివాస్, వజీరు రాజేశ్వరరావు, మోరే మైసరావు, ఖైరిక కొమురయ్య, తుమ్మరపల్లి రాజేశ్వరరావు, వరికల మైసరావు, దూదాటి నరసింగరావు, కౌడ గాని బాపురావు, వరువాల మైసరావు, మోటే గణేష్, దరగాని శ్యామ రావు, బోరగాని గోపాల్, ఉపాసి రాజేశ్వరరావు, యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హైనా దాడిలో దూడమృతి

నవతెలంగాణ-జఫర్‌గడ్

హైనా దాడిలో దూడపిల్ల మృతి చెందిన సంఘటన మండలంలోని అల్వార్ బండతండాలో (శంకర్ తండలో) చోటు చేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం మండలంలోని అల్వార్ బండతండాకు చెందిన రైతు లకావత్ తిరుపతికి చెందిన లేగదూడను రైతు రోజువారిగా తన కొట్టంలో ఉంచాడు. బుధవారం ఉదయం వచ్చి చూడగా లేక దూడ శరీరం ఛిద్రమై మృతి చెంది ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైన చుట్టుపక్కల ప్రాంతాల్లో తిరుగుతూ పశువులపైదాడి చేస్తుందన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-నక్కలగుట్ట

హనుమకొండ జిల్లా హంటర్‌రోడ్ వరంగల్ పబ్లిక్ స్కూల్ సమీపంలో గల ఆటోలో ఉప్పలయ్య అనేవ్యక్తి అనుమానాస్పదంగా మతి చెందాడు. ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సిఐ సత్యనారాయణరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపటాగా మృతుడు హైదరాబాద్ చెందినవాడుగా గుర్తించారు.

ట్రంప్ ప్రభుత్వ దుశ్చర్యలను ఖండించండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులంటూ దోపిడి దారులు గా, దొంగలుగా చిత్రీకరించి, అక్రమంగా బందించి, దేశం సరిహద్దులు దాటిస్తున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దుర్మార్గ పూరిత దుశ్చర్యలను ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని పిడియస్‌యు తెలంగాణ రాష్ట్రఅధ్యక్షులు కాంపాటి పథ్వీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహరావులు కోరారు.బుధవారం కేయూ మొదటి గేటు ముందు పిడియస్‌యు ఆధ్వర్యంలో అమెరికాలో భారతీయుల పట్ల డోనాల్డ్ ట్రంప్ ప్ర భుత్వ దుశ్చర్యలను, భారతీయులకు అవమానం జరిగినా స్పందించకుండా నోరు మెదపని మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో వివక్షపై వామపక్ష పార్టీల నిరసన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపై బుధవారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్‌లో వామపక్ష పార్టీల చేతికి సంకెళ్లతో వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.జ్యోతి, మండ సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

కేజీబీవీ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన ఎంపీడీఓ రాములు

నవతెలంగాణ-పాలకుర్తి



గురుకుల పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఎంపీడీవో రాములు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే కూరగాయలు. ఆహార ధాన్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కత నిశ్చయంతో ఉందని తెలిపారు. ఆహారంలో నాణ్యత పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల స్పెషల్ అధికారిణి భైరపాక నవీన, ఇంచార్జి ఉపాధ్యాయులు హైమావతి, విశాలాక్షి పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గదర్శకంలో గిరిజనులు అభివృద్ధి చెందాలి

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి : కడియం
- కడియం ఫౌండేషన్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గిరిజనుల ఆరాధికుడు శ్రీ సంతూ సేవాలాల్ మార్గదర్శకంలో గిరిజనులు అభివృద్ధి చెందాలని వరంగల్ ఎంపీడాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు ఆకాంక్షించారు. సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకల్లో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలో 7 మండలాల గిరిజన ప్రజలతో అధికారికంగా నిర్వహించిన వేడుకలకు ఎంపీ, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గిరిజన వేషధారణలో బంజార మహిళలతో కలిసి ఎంపీ కావ్య, సంప్రదాయనృత్యం చేశారు. గురూజీ రమేష్ ఆధ్వర్యంలో సంప్రదాయ భోగ్ బండార్ సమర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు. భాయ్ భియనా సేన రామ్ రామ్! అంటూ బంజారాభాషలో వారి ప్రసంగాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు చైతన్యవంతమై పోరాడాలన్నారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సేవాలాల్ ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం ఏడాది కాలంలోనే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తారని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి, రోడ్లు, కమిటీ భవనాల నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నుండి నిధులు మంజూరు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనేఇల్లు, సమాజం బాగుంటుందన్నారు. త్వరలోనే కడియం ఫౌండేషన్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కడియం కుటుంబం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. 30 ఏళ్ల రాజకీయ చరిత్రలో తనకు నియోజక వర్గ ప్రజలు అవకాశం కల్పిస్తూ, పలుశాఖల్లో ప్రజా ప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. బంజారాల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పం తనదన్నారు.

22తండాలను జీపీలుగా మార్చి, ప్రజా సౌకర్యాలు, విద్యావకాశాలు మెరుగుపరచామన్నారు. గిరిజన పిల్లల్ని పనికి కాదు.. పంపేది.. బడికి పంపాలి.. కుటుంబ యజమానులు మద్యానికిదూరంగా ఉండాలని, కుటుంబాన్ని కాపాడుకోవాలని సూచించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సేవాలాల్ జయంతి అధికారికంగా ప్రకటించడం జరిగిందని, గత ప్రభుత్వంలో రూ.1కోటి నిధులు వెచ్చిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2కోట్లు మంజూరి ఇచ్చిందని, సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజారా ఉద్యోగులకు సెలవులు ఇచ్చామన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు, ఏఎంసి చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డి, వేడుకల ఛైర్మన్ రాజేష్‌నాయక్, స్వామినాయక్, హుస్సేన్ నాయక్, రూప్ల నాయక్, చిరంజీవి నాయక్, రమేష్ నాయక్, మోహన్ నాయక్, వెంకన్న నాయక్, సుమన్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్

నవతెలంగాణ-డెస్క్



ఏప్రిల్ 2 నుండి 6 వరకు ఐదు రోజులపాటు తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరిగే సీపీఐ(ఎం) 24వ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కనుకా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా అబ్బాస్ హాజరై మాట్లాడుతూ సీపీఐ(ఎం) పార్టీ దేశంలో మూడేళ్లగా నిర్వహించిన ప్రజా పోరాటాలపై సమీక్షించుకొని రాబోయే మూడేళ్ల కోసం దేశంలో ప్రజల పక్షాన నిర్వహించబోయే పోరాటాలకు రూపకల్పన చేయడానికి ఈ మహాసభ వేదిక కాబోతుందన్నారు. దేశ నలుమూలల నుండి ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న కాకలు తీరిన కమ్యూనిస్టుయోధులు ఈ మహాసభలకు ప్రతినిధులుగా హాజరవుతారని, దీంతోపాటు వివిధదేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఈ మహాసభలో పాల్గొని రైతులు , ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు , మహిళలు, వృత్తిదారులు వ్యవసాయ కార్మికులు విద్యార్థులు యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తుపోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఈ.అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారం రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బోడ నరేందర్, పి. ఉపేందర్, రమేష్, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఝాన్సీరెడ్డి



- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీటీసీ క్లస్టర్, గ్రామాల ఇన్చార్జిలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలోనే ప్రజా రంజక ఆకర్షితమైన పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సమస్యలను పరిష్కారం చేసేందుకు కషి చేస్తుందని తెలిపారు. అర్హులైన రైతులందరికీ ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి దేశానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగం, 500లకే సబ్సిడీ గ్యాస్ తోపాటు ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలకు రేషన్ కార్డుల మంజూరు, రైతులకు రైతు భరోసా, భూమిలేని రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను సిద్ధం చేశారని తెలిపారు.

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు గ్రామస్థాయిలో ప్రజలకు అభివద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని, విభేదాలను విలనాడినప్పుడే ప్రజల్లో నాయకులపై నమ్మకం కలుగుతుందని సూచించారు. కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, గ్రామాల ఇన్చార్జులుగా నియమించిన వ్యక్తులకు పార్టీ పటిష్టత కోసం మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, నాయకులు జలగం కుమార్, వీరమనేని యాకాంతరావు, మారం శ్రీనివాస్, మొలుగూరి యాకయ్య గౌడ్, పెనుగొండ రమేష్, కమ్మగాని నాగన్నగౌడ్, అడ్డూరి రవీందర్ రావు, పోగు శ్రీనివాస్, లావుడియా భాస్కర్ నాయక్, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, లోనే శ్రీనివాస్, గద్దం యాకసోమయ్య, భూమా రంగయ్య, గోనె మహేందర్ రెడ్డి, హరిలాల్ నాయక్, పశులాది వెంకటేష్, బండిపెళ్లి మనమ్మ, ఏలూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

కొడకండ్ల : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కొత్త పాత కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయికృష్ణ,రాజేష్ నాయక్, యాకయ్య, రవీందర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల హాస్టల్ బాట

వసతిగహాల్లో రాత్రి బస .. విద్యార్థుల సౌకర్యాలపై ఆరా...!

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రభుత్వ సంక్షేమ వసతి గహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పనపై జిల్లా యంత్రాంగం దృష్టి కేంద్రీకరించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో పేదవిద్యార్థులే వసతి పొందుతున్నారు. అందులో రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాల నుంచి వచ్చినవారే అధికంగా ఉంటున్నారు. వీరందరికీ హాస్టళ్లలో నాణ్యమైన భోజనంతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కల్పిస్తున్న వసతులను తనిఖీచేసేందుకు హాస్టళ్లలో విద్యార్థులతో పాటు అధికారులు రాత్రి బస చేయాలని కలెక్టర్ నిర్ణయించారు. ఈమేరకు ఆదేశాలు జారీచేశారు. దీంతో బుధవారం రాత్రి అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, అక్కడే బస చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయనున్నారు. ప్రత్యేకాధికారి, డీపీఓ స్వరూప స్థానిక మైనార్టీ సంక్షేమ వసగృహంలో, ఆర్డీఓ డీఎస్ వెంకన్న స్థానిక సాంఘీక సంక్షేమ వసతి గృహంలో రాత్రి బసచేసి విద్యార్థులతో మమేకమై ముచ్చటించారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా ? వార్డెన్ల పర్యవేక్షణ ఎలా ఉంది ?విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఎలాంటి సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై విద్యార్థులను, సిబ్బందిని వేర్వేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షల నేపథ్యంలో సరైన వాతావరణం, సమయంలో విద్యార్థులతో చదివించాలని, వారి సందేహాలను తీర్చి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. ఏవేని సమస్యలున్నచో తమ దష్టికి తెస్తే, ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పరిష్కార మార్గం లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవీలత, కతామూర్తి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో డిప్యూటేషన్ల లీలలు..

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

విద్యాశాఖలో కొనసాగుతున్న డిప్యూటేషన్ల వ్యవహారంలో ఉన్నవి లేనట్లుగా, లేనివి ఉన్నట్లుగా సష్టించి నిబంధనలను తుంగలో తొక్కి పని సర్దుబాటు పేరుతో కొంతమంది అధికార గణం మాయ ప్రపంచాన్నే సృష్టిస్తున్నారు. పని సర్దుబాటు కోసం ఒక సంవత్సరం కోసం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ అనుమతిస్తే ఆరేడు సంవత్సరాలుగా డిఈ ఓ కార్యాలయంలో ఎపిఓ పేరుతో కొనసాగుతున్న ఉధంతం ఒకవైపు, ఆరోగ్య సమస్యలను కారణంగా చూపించి డిప్యూటేషన్ పేరుతో మారుమూల ప్రాం తం నుండి జిల్లా కేంద్రంలో తిష్ఠ వేసిన మహిళా ఉపాధ్యాయురాలి ఉధంతం మరోవైపు, ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో జనగామ పట్టణ నడిబొడ్డున ఉన్న ఒక ఎయిడెడ్ ఉన్నత పాఠశాలకు డిప్యూటేషన్‌పై వచ్చి అక్కడ కూడా విధి నిర్వహణలో ఉండకుండా డీఈవో కార్యాలయంలో చక్రం తిప్పుతున్న ఉపాధ్యాయుడు. ఇలాంటి వ్యవహారాలనన్నీ జనగామ విద్యా శాఖలోనే సాధ్యం. వీటిని గమనంలోకి తీసుకున్నప్పుడు విద్యాశాఖలో జరుగుతున్న మాయాజాల తతంగం సామాన్యులకు అర్థంకాని స్థాయిలో జరుగుతుంది.

సాధారణంగా టిప్యూటేషన్ స్కూల్ కాంప్లెక్స్ నుండి మరో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో జరిగితే మండల విద్యాశాఖ అధికారి అనుమతి సరిపోతుంది. మండలనుండి మరో మండలానికి డిప్యూటేషన్ పై వెళ్లాలంటే జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి తప్పనిసరి. పాఠశాల విడిచి మరోచోట డిప్యూటేషన్‌పై వెళ్లాలంటే మాత్రం విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు ఉండాల్సిందే. నిబంధనల్లో ఉన్న లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకునేం దుకు ఒక్కొక్కరూ ఒక్కో పద్ధతిలో పక్కదారి పట్టిస్తున్నారు. జఫర్‌గడ్ మండలంలో డిప్యూటేషన్ పై వెళ్లేందుకు ఒక ఉపాధ్యాయుడు ససేమీరా అంటే షోకాజ్ నోటీసు ఇచ్చి బలవంతంగా పంపిన సంఘటనలు జిల్లాలో ఉన్నాయి.

కలెక్టర్ అనుమతి ఉన్నదని చెప్పుకుంటూ మరి కొంతమంది అక్రమంగా డిప్యూటేషన్ల పై కొనసాగుతున్నారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ డైరెక్టర్ తదితర ఉన్నతాధికారులు జనగామ జిల్లా విద్యాశాఖలో కొనసాగుతున్న డిప్యూటేషన్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించి విచారణ చేయాల్సి అవసరం ఉందని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



నవతెలంగాణ-కొడకండ్ల

ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి పురస్కరించుకొని బుధవారం మండలంలోని రామవరం గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొడగాని నవీన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ వీరత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు రామోజీ ప్రధాన కార్యదర్శి సోమరాములు సత్తయ్య శ్రీనివాస్ సురేష్ నరసింహాస్వామి, మల్లయ్య పూర్ణచందర్ మహేష్ సునీల్ఉదయ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్లలో...

లింగాలఘణపురం మండలం లోని నెల్లుట్లలో బుధవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల బాటపట్టిన జిల్లా అధికార యంత్రాంగం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలోని అధికార యంత్రాంగం అంతా వసతి గృహాల బాట పట్టారు బుధవారం రాత్రి విద్యార్థులతో కలిసి అక్కడే భోజనాలు చేసి నిద్రించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలలు, వసతి గృహాల్లో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారుల రాత్రి బస చేస్తున్నారు. కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఆదేశానుసారం, అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు జిల్లాలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు/ కళాశాలలు, వసతి గృహాలను సందర్శించి, తనిఖీ చేసి, అక్కడి వసతులను ప్రత్యక్షంగా పరిశీలంచడంతో పాటు విద్యార్థుల ప్రతిభాపాటవాలను పరీక్షించారు. అలాగే వంట గదుల్లో నిల్వచేసిన సరుకులను క్షుణ్ణంగా పర్యవేక్షించి, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని తయారు చేస్తున్నారా? లేదా? అని తెలుసుకొని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. విద్యార్థులతో సరదాగా సంభాషించి,వసతిగృహాల్లో కల్పిస్తున్న



సదుపాయాలను, బోధనా పద్ధతులపై ఆరా తీశారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, కష్టపడి ఇష్టంతో చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, గురువులకు, చదివే చదువుకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాత్రి బస చేసి, నిద్రించారు.

జిల్లా పాలనాధికారి గురువైన వేళ

ఐదవ, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతుల్లోని విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు.



ఈ నేపథ్యంలో మాక్ టెస్టులో ఎన్ని మార్కులు వచ్చాయని? పది ఫలితాల్లో 500, 540కి పైగా మార్కులు ఎంతమంది సాధిస్తారు? విజయోస్తు స్టడీ మెటీరియల్ ను ప్రతిరోజూ సాధన చేసి, మార్చ్ చివరికల్లా పూర్తిచేయాలని సూచించారు. గణితంలోని సెట్స్, ట్రిగనామెట్రీ, మెన్సురేషన్, రియల్ నంబర్స్, లీనియర్ ఈక్వేషన్స్, జామెట్రీ, పాలినామియల్స్, వంటి తదితర అంశాలపై అలాగే విజ్ఞాన శాస్త్రం సబ్జెక్టులోని రసాయన శాస్త్రంలోని పలు అంశాలపై గురువుగా మారికి క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా బోధించారు.



ఈ క్రమంలో విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తూనే ఎలాంటి ఒత్తిడికి గురవ్వకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్, ఏటీపీ ఆర్.శ్రీనివాస్, డీడబ్ల్యు జవహర్ లాల్, సీనియర్ ఫ్యాకల్టీ స్లీవరాజు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ ట్రెజరీ కార్యాలయం తనిఖీ..



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని జిల్లా ఖజానాధికారి వి.సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. కార్యాలయానికి తనిఖీ సిబ్బందితో చేరుకున్న జిల్లా ఖజానాధికారి సబ్ ట్రెజరీ కార్యాలయం పరిధిలోని కొత్తగూడ, గంగారం, గూడూరు పలు ప్రభుత్వ లావాదేవీలకు సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెన్షన్లు, బిల్లులు, డిపాజిట్లకు సంబంధించిన వివిధ రకాల ఫైళ్లను పరిశీలించారు. అయన వెంట ఎస్‌టీవో జయశంకర్, మమ్మద్ షబ్బీర్ భాషా,. సీనియర్ అకౌంటెంట్ ఎం.వెంకటేష్, గూడూరు సబ్ ట్రెజరీ అధికారి రఫీ, జూనియర్ అసిస్టెంట్ బి.నాగేశ్వర్‌రావు, ఆఫీస్ సిబ్బంది సందీప్‌లు పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీడీవోకు వినతి..



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్:

మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పూర్ణచందర్ రెడ్డికి యూనియన్ అధ్యక్షుడు తాండాల ఆంజనేయులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు దిగిపోయి నేటికీ 14 నెలలు గడుస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నిధులు, పాత బకాయిలు విడుదల చేయకపోవడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క జేబుల నుండి ఖర్చు పెడుతున్నారని, ఆ ఖర్చు పెరిగిపోయి నేడు కార్యదర్శుల కుటుంబం వెళ్లదీయడానికి ఇబ్బందిగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో నిశాంత్, పుల్లూరి కార్తీక్, ప్రభు, శేఖర్, శ్రీకాంత్, శ్రావణి, నీరజ, శోభ, లెనిన్, సతీష్, సుమన్, రాజు, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

జబర్ధస్త్ రాజమౌళికి ఘన సన్మానం..



నవతెలంగాణ-మహబూబాబాద్

డాక్టరేట్ అందుకున్న జబర్దస్త్ రాజమౌళిని పురప్రముఖులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో జర్నలిస్ట్ గుండెల రాజు సారధ్యంలో కొమిరె సాకి అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ముఖ అతిధిగా హాజరైన ప్రముఖ సినీ సంగీత దర్శకుడు బోలేశావలి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన గడ్డం రాజమౌళి సక్సెస్‌కు మారుపేరుగా నిలిచారన్నారు. ఎక్కడో మారుమూల జంగిలిగొండ గ్రామం నుండి అంచెలంచెలుగా ఎదిగి వెండితెరపై నవ్వుల జల్లు కురిపిస్తున్న రాజమౌళికి గౌరవ డాక్టరేట్ రావడం ఒక కళాకారునికి దక్కిన అరుదైన గౌరవమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దేవరం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తనజీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో వెండితెరపై నటునిగా రాణించడం గొప్పవిషయమన్నాడు.నటుడిగానే కాకుండా ఎంతోంది నిరుపేదలకు సహాయసహకారాలు అందిస్తూ తన ఉదారతను చాటుకున్న మంచి మనిషి అని ప్రశంసించాడు. తన అభినయంతో నవ్వులు పూయించే రాజమౌళి ఎంతోమంది కళాకారులకు స్ఫూర్తిగా నిలిచారన్నాడు. సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు సాధులల శ్రీనివాస్ మాట్లాడుతూ గడ్డం రాజమౌళి మానుకోట కళారంగానికే మకుటాయమానంగా నిలిచారన్నాడు. బుల్లితెరనుండి వెండితెరపై తన హాస్య నటనా ప్రావీణ్యంతో మన ప్రాంతానికి గొప్ప పేరు, గుర్తింపు తెచ్చాడన్నారు. సీపీఐ నాయకులు విజయ్‌సారధి మాట్లాడుతూ మారుమూల పల్లెనుండి టాలీవుడ్ లో గొప్ప క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తున్న గడ్డం రాజమౌళికి మునుముందు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ నటుని అవార్డు రావాలని ఆకాంక్షించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జబర్దస్త్ రాజమౌళిని గతంలోనే మున్సిపాలిటీ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నామన్నాడు. ఎన్నో ప్రజాయుత చైతన్య కార్యక్రమాలు నిర్వహించి రాజమౌళి సందేశం ద్వారా సమాజమార్పుకు నాంది పలికామన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి రాష్ట్ర అధ్యక్షుడు కొమిరె వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమ ఆధ్యాంతం ధూంధాం పాటలతో హోరెత్తించారు. స్నేహితులు, అభిమానులు గడ్డం రాజమౌళి దంపతులను గజమాలతో సత్కరించి శాలువాలతో జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అజయ్‌సారధి, శంతన్ రామరాజు, కూతురు సత్యనారాయణ, గిద్దె రాం నర్సయ్య, బండ వెంకన్న, కంబాలాపల్లి సత్యనారాయణ, డాక్టర్ పరికిపండ్ల అశోక్, జానీ, ఐలేష్‌తో కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత... రైతుల కలత..!



- రైతుల అవస్థలు
- పోలీసుల పహారాలో.. యూరియా అమ్మకాలు

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్:

మండలంలో యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారు. రైతు సహకార కేంద్రాలు, ఆగ్రోస్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత యాసంగిలో మండల రైతులు వరి, మొక్కజొన్న సాగు చేశారు. ప్రస్తుతం ఈపంటలకు యూరియా వేయాల్సి ఉంటుంది. మండలంలోని సహకార రైతు బజార్‌కు బుధవారం 200 యూరియా బస్తాలు రాగా సమాచారం అందుకున్న రైతులు పెద్ద ఎత్తున బారులు తీరారు. నిర్వాహకులు ఒక్కొక్కరికి రెండు సంచులు మాత్రమే ఇచ్చారు. మధ్యాహ్నం వరకు సంచులు అయిపోవడంతో రైతులు నిరాశగా వెనుదిరిగారు. రైతులు భారీగా యూరియా బస్తాల కోసం రైతు కేంద్రాలకు వస్తుండడంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులను ఏర్పాటు చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. యూరియా బస్తా ధర రూ.266.50 ఉండగా ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో రూ.320 వరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా అమ్మకాలు జరపాల్సి ఉన్నా నిబంధనలను అతిక్రమించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఎరువుల దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. యూరియా అమ్మకాలు బ్లాక్ మార్కెట్లలో విక్రయిస్తున్నా వ్యవసాయశాఖ చూసిచూడనట్లు వ్యవహరిస్తుందని, రైతుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. కొంత మంది రైతులయితే యూరియా బస్తాల కోసం జిల్లా మొత్తం తిరుగుతున్నా దొరకక పోవడంతో వరి పొలానికి మందు వేయకుండానే వదిలేసిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

20 బస్తాలకు నాలుగు మాత్రమే ఇచ్చారు



తమకున్న ఏడు ఎకరాల్లో వరి, మొక్కజొన్న సాగు చేశాను. పంటల ఎదుగుదలకు 20 బస్తాలు కావాల్సి ఉండగా రైతు బజార్‌లో నాలుగు మాత్రమే ఇచ్చారు. ఎరువుల దుకాణాల్లో యూరియా దొరకడం లేదు. వ్యవసాయాధికారులు స్పందించి రైతులకు యూరియా అందించి సహకరించాలి.

-హంస్సేన్‌బీ, వెలికట్ట

పొద్దుగాల వచ్చి లైన్‌లో నిలబడ్డ..



యూరియా కోసం బుధవారం పొద్దుగాల వచ్చి లైన్‌లో నిలబడ్డ యూరియా కోసం లైన్‌లో నిలబడితే రెండు బస్తాలు మాత్రమే ఇచ్చారు కొరతతో పని అంతా వదులుకొని వస్తే రెండు బస్తాలే ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు యూరియాను అందజేయాలి..

-దొంగరి వెంకన్న రైతు మాటేడు

రైస్ మిల్లులలో.. అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని శ్రీసాయి, జగదాంబ రైస్ మిల్లులను బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారిలి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన రైస్ మిల్లులోని రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ద్వారా వెంటనే చేయాలన్నారు. ఖరీఫ్ 2024 -25 కు సంబంధించి సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వేగంగా చేయాలని మిల్లర్లను ఆదేశించారు. మిల్లులకు సంబంధించి పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు నిత్యం రైస్ మిల్లులను తనిఖీలు నిర్వహిస్తామని ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

నేర రహిత సమాజమే అంతిమ ధ్యేయం..

- అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్





నవతెలంగాణ-మహబూబాబాద్

నేర రైతు సమాజమే మన అంతిమ ధ్యేయమని నేరాల శాతాన్ని తగ్గింపుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అందరూ పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదు రవుతున్న సమస్యలను కూలంకషంగా తెలు సుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డీఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని, తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలన్నారు. రోజువారీ పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా, వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.



నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-తొర్రూర్

సగర తాపీ మేస్త్రీ కార్మిక సంఘం తొర్రూరు డివిజన్ నూతన కమిటీ బుధవారం స్థానిక కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షునిగా సోమ హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మార్క అరుణ్ కుమార్, కోశాధికారిగా బైన అనిల్, ఉపాధ్యక్షులుగా మొగిలి మల్లేశం, సంయుక్త కార్యదర్శులుగా నీలం పెద్ద లక్ష్మయ్య, కల్లూరి నరసింహారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు సోమ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తాపీ మేస్త్రీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాపీ మేస్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మాపై నమ్మకంతో ఎన్నుకున్న తాపీ మేస్త్రీల సభ్యులకు రుణపడి ఉంటామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీని సగర సంఘం రాష్ట్ర కోశాధికారి వండ్లకొండ కుమారస్వామి, సగర (ఉప్పర) కులానికి చెందిన తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై నలబోల శంకర్, కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, యాదగిరి నాయక్, సంఘం సభ్యులు పూలమాలవేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సోమ సత్యం, సోమ రాజన్న, సోమ సాంబయ్య, వేముల వెంకన్న, దుంపల సమ్మయ్య, గుంజి నరసింహులు, మేస్త్రి సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెటి శంకరయ్య, మేస్త్రి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక పర్మిషన్లు లేక ఇబ్బందులు పడుతున్న భవన నిర్మాణ కార్మికులు

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మార్క సాంబయ్య



నవతెలంగాణ-తొర్రూర్

భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక పర్మిషన్లు ఇవ్వకపోవడం వలన భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ఇండ్ల నిర్మాణం కోసం పర్మిషన్లు తీసుకొని నిర్మాణాలు చేసుకునే వారికి ఇసుక అనుమతులు ఇచ్చే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టి భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్క సాంబయ్య డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఇసుక పర్మిషన్లు ఇవ్వకుండా ఇంటి నిర్మాణం చేసుకునే వారితోపాటు భవన నిర్మాణ కార్మికులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గోదారి ఇసుక కొందామని వెళితే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, అందుకోసం గోదారి ఇసుక కొనలేని పరిస్థితుల్లో ఇంటి యజమానులు ఉన్నారన్నారు. ఇంటి పర్మిషన్లు తీసుకొని పక్కాగా ఇంటి నిర్మాణానికి వాడుకునే వారికి అన్ని నిర్మాణాల కోసం ఇసుక పర్మిషన్లు ప్రభుత్వం ఇవ్వాలని ఆయన కోరారు.

ఎరువుల దుకాణాల తనిఖీ..

నవతెలంగాణ-తొర్రూరు

తొరూరు పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం మరిపెడ ఎడీఏ విజయచంద్ర ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పలు దుకాణాలలో రికార్డులు, గ్రోమోర్ దుకాణాలను, గోదాములలో స్టాకులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా యూరియా కొరత లేదన్నారు. ఎరువుల వ్యాపారులు ఎక్కువ ధరకు అమ్మినా, కృత్రిమ కొరత సష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే అట్టి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వ్యాపారస్తుడు నిబంధనల మేరకు వ్యాపారం చేయాలని, అతిక్రమించినచో చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో భాస్కర్ పాల్గొన్నారు.



జీపీలకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- ఎంపీడీవోకు వినతి

నవతెలంగాణ-గార్ల:

పంచాయతీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ రమేష్, వాంకుడోతు అభిలాష్ లు కోరారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి సంవత్సరం అవుతుందని, పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ బిల్లులను చెల్లించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎంపీడీవో మంగమ్మకు గ్రామపంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎ.కిషన్ నాయక్, బి.వెంకటేష్, రామకష్ణ, వెంకటేశ్వర్లు, రాజేందర్, కిరణ్, సురేందర్, మంగీలాల్, క్రాంతి కుమార్, అనిల్‌కుమార్, మహేష్, సరస్వతీ, సరిత తదితరులు ఉన్నారు.

ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-పెద్దవంగర:



నేషనల్ మీన్స్ కంమెరిట్ స్కాలర్‌షిప్‌కు మండలం నుండి చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్రోజు విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతేడాది నవంబర్ నెలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించారని, ఈ పరీక్షలో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు వర్రె వర్షిత్, ఆవుల తరుణ్‌లు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రతి ఏటా రూ.12 వేల చొప్పున రూ.48 వేల ఉపకార వేతనం వస్తుందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడితో పాటుగా, ఉపాధ్యాయులు జె.రమేష్, కోటేశ్వర్ సురేందర్, యాకన్న, శివకుమార్, యుగేంధర్, మల్లేశం, ఎం.రమేష్, కరుణ, తల్లిదండ్రులు అభినందించారు.

శివాజీ యువతరానికి ఆదర్శప్రాయం

నవతెలంగాణ-పెద్దవంగర:



మరాఠా సామ్రాజ్య వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ యువతరానికి ఆదర్శప్రాయమని యూత్ నాయకులు కూతురు అనుదీప్, శ్రీరాం వెంకటేశ్వర్లు, అనపురం రాజులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శివాజీ 394వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి యూత్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 54 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తన తల్లి జీజీయాబాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం భీకరమైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందువులను కాపాడిన ఘనత శివాజీదేనన్నారు. ఈ కార్యక్రమంలో ముద్రబోయిన శ్రీకాంత్, కసరబోయిన శివ, ఏదునూరి కళ్యాణ్, అనపురం సాగర్, కుక్కల మహేష్, దుండే రాము, హరీష్, ధీకొండ శ్యామ్, ప్రవీణ్, కందుల అనిల్, రవీంద్ర చారి, శివ రామకృష్ణ, సాయి, యాట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' ఎఫెక్ట్

యూరియా బ్లాక్ దందాపై.. అధికారుల తనిఖీలు..

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్

యూరియా బ్లాక్ దందాపై బుధవారం 'నవతెలంగాణ'లో ప్రచురితమైన వార్తకు అధికారులు బుధవారం డివిజన్ కేంద్రంలోని ఫర్టిలైజర్స్ షాపులపై మరిపెడ ఏడిఏ విజయ్‌చంద్ర స్థానిక వ్యవసాయ అధికారి భాస్కర్‌తో కలిసి తనిఖీలు చేశారు. రికార్డులను పరిశీలించారు ఈసందర్భంగా యూరియా కత్రిమ కొరత సృష్టిస్తే, ఎక్కువ ధరలకు అమ్మితే షాపులను సీజ్ చేస్తామని తెలిపారు..

ట్రాక్టర్ అదుపుతప్పి మహిళ మృతి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



శుభకార్యానికి వెళ్తూ ట్రాక్టర్ అదుపుతప్పి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో నెలకొంది. స్థానిక అదనపు ఎస్సై రాంజీనాయక్ తెలిపిన వివరాల ప్రకారం నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామ శివారు బోటీ మీదితండాకు చెందిన బానోతు మంజుల 30 రాయపర్తి మండలం సన్నూరు శివారు సుభాష్ తండాకు శుభకార్యానికి వెళ్తూ మడిపల్లి శివారు సోమారపుకుంట తండా మూలమలుపు వద్ద ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త వల్ల అదుపుతప్పి గుంతలోకి దూసుకెళ్లడంతో బానోతు మంజుల తలపై చాతి పై నుండి ట్రాక్టర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి పాప తొమ్మిది సంవత్సరాలు, బాబు ఏడు సంవత్సరాలు వయసు గలవారు ఉన్నారు. ఈమె భర్త గతంలోనే చనిపోవడం జరిగిందని అదనపు ఎస్సై రాంజీ నాయక్ తెలిపారు.

విద్యుదాఘాతంతో గృహోఉపకరణాలు దగ్ధం

- రూ.40 వేలు నష్టం..

నవతెలంగాణ-పెద్దవంగర:

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో గృహ ఉపకరణాలు దగ్ధమైన ఘటన మండలంలోని బొమ్మకల్ గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. ఆర్ఐ భూక్యా లష్కర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎరసాని సమ్మయ్య ఇంట్లో రాత్రి 6:30 గంటల సమయంలో కాలిన వాసన రావడంతో హుటాహుటిన వెళ్ళి చూసేసరికి ఇంట్లోని గృహోపకరణాలు దగ్ధమవుతున్నాయి. గృహ ఉపకరణాలు ఫ్రిజ్, ఫ్యాన్, వంట సామాన్లు కాలిపోవడంతో రూ.40 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయారు. స్థానికులు సకాలంలో స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని బాధితుడు తెలిపారు.

ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు, మరాఠాయోధుడు, శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. ఆ మహావీరుడి దివ్యస్మృతికి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో శివాజీ మహారాజ్ అభిమాన సంఘం నాయకులు పనీకర రాహుల్ రాయ్, తంగేళ్లపల్లి అన్వేష్, సట్ల చరణ్, తూర్పాడ్ మెండీస్, బసనబోయిన రాజ్‌కుమార్, ఆబోతు మధు యాదవ్, శివమణి, అన్వేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



తండా ధర్మారంలో అగ్ని ప్రమాదం

- 1200 గడ్డి మోపులు దగ్ధం
- రూ.లక్ష మేర ఆస్తి నష్టం

నవతెలంగాణ-మరిపెడ

గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా 6 గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.లక్ష బాధిత రైతులకు నష్టం వాటిల్లిన ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తండాధర్మారం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. బాధిత రైతుల కథనం ప్రకారం తండధర్మారం గ్రామ పంచాయతీకి చెందిన రైతులు గుగులోతు భగవాన్, గుగులోతు హచ్చు. గుగులోతు దేవేందర్. గుగులోతు ధర్మా గ్రామ శివారు రోడ్డు సమీపంలో 6 గడ్డివాములను పేర్చుకున్నారు. ఈక్రమంలో గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు గ్రామ పురవీధులను శుభ్రం చేసి చెత్తను కాల్చారు. ఈక్రమంలో చెత్తకు పెట్టిన మంటలు రోడ్డు వెంట పేర్చుకున్న గడ్డివాములకు వ్యాపించాయి. ఈమంటల్లో ఒకదాని తర్వాత మరొకటి చొప్పున 6 గడ్డివాములు అంటుకొని మంటలు చెలరేగాయి.సమాచారం మేరకు మరిపెడ ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికి మంటల్లో సుమారు 1200 గడ్డి మోపులు కాలిపోయి బూడిదయ్యాయి. ఈసంఘటనలో రూ. లక్ష మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు బోరున విలపిస్తూ తెలిపారు. తమ పశువులకు ఏడాదిగా పశుగ్రాసం ఎట్లా అని ఆ గ్రామ రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పశుగ్రాసం అందించి తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకున్నారు.

వ్యాపార రంగంలో రాణించాలి

- సీఐ రాజ్‌కుమార్‌గౌడ్
- బొమ్మరిల్లు బిర్యానీ రెస్టారెంట్ ప్రారంభం..

నవతెలంగాణ-మరిపెడ



వ్యాపార రంగంలో యువత రాణించాలని, సొంత కాళ్లపై నిలబడి ఆర్థిక అభివృద్ధి సాధించాలని మరిపెడ సీఐ రాజ్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో స్థానిక లక్ష్మారెడ్డి ఫంక్షన్‌హాల్ పక్కన బొమ్మరిల్లు బిర్యాని ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా బిజినెస్ లో రాణించటానికి అవకాశాలున్నాయని తెలిపారు. వ్యాపారంలో లాభాలు, నష్టాలు వచ్చినా నిలదొక్కుకొని నిలబడాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ ఊరుగొండ శ్రీనివాస్, ఊరుకొండ మహేష్, ప్రోపరేటర్ ఊరుగొండ గణేష్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-గణపురం

మండలం మాధవరావుపల్లి కాలనీలో గత రెండు రోజుల నుండి పండుగ వాతావరణంలో, భూలక్ష్మీ (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. బుధవారం ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బొడ్రాయి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలక్ష్మీ భూలక్ష్మీ(బొడ్రాయి) పోచమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్‌కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుదవారం తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు.విద్యుత్ మీటర్లలో సమస్యలు, అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు,) విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా, నూతన సర్వీసు మంజూరు మరియు సర్వీస్ క్యాన్సలేషన్,) అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటి సమస్యలు మొదలగు అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్‌ఫ్రీ నంబర్ 1912ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు.


యువత క్రీడలో రాణించాలి

ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి

కాళేశ్వరంలో క్రీడాకారులకు బహుమతి అందజేత

నవతెలంగాణ-కాళేశ్వరం

యువత క్రీడలో రాణించాలని ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం గ్రామంలో మాజీ ఎంపీటీసీ రేవల్లి మమత నాగరాజు ఆధ్వర్యంలో క్రీ. శే. బందెల రాజేశ్వరి జ్ఞాపకార్థం జరుగుతున్న క్రీడా పోటీల బహుమతి ప్రదానోత్సవంలో పాల్గొని క్రీడాకారులకు బహుమతికి అందజేశారు. క్రీడలలో గెలుపొందిన సన్ రైజర్స్ టీమ్ కుమొదటి బహుమతి అందజేసి, కేజీ ఎఫ్ 11టీంకు రెండవ బహుమతి అందజేసి మాట్లాడారు. యువతల క్రీడల్లో రానిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడలో రాణించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యువత కోసం ఎంతో ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు,జిల్లా కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి,మండల కార్యదర్శి మెంగాని అశోక్, మాజీ ఎంపిటిసి మమత నాగరాజు, నాయకులు మధుసూదన్, సత్యనారాయణ, శివరాజు,గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.




బాల్య వివాహాలను అరికట్టాలి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

మహిళలు ప్రజలు బాల్య వివాహం పట్ల అవగాహన కలిగి ఉండాలని బాల్య వివాహాలను అరికట్టాలని, సైబర్ మేళాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళ సాధికారత కేంద్ర సిబ్బంది అనూష మమత అన్నారు. బుధవారం చిట్యాల సబ్ సెంటర్‌లో అనూష, మమత మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ విద్యార్థులకు ఆడపిల్లల విద్య సేఫ్ టచ్- అన్ సేఫ్ టచ్, అక్రమ రవాణా, బాల్య వివాహ నిషేధ చట్టం, మొబైల్ వాడటం వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. 18ఏండ్ల లోపు పిల్లలు ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌ని ఉపయోగించుకోవాలని వివరించారు. మహిళల హక్కులు, సేవలు పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం 2013, లింగ నిర్ధారణ చట్టం, ఆడ మగ సమానమేనని బాల్య వివాహాలను అరికట్టాలని, లింగ వివక్షత చూప వద్దని తెలిపారు. సైబర్ నేరాలు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181, వృద్ధులు14567 ,సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత, అకౌంట్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.




కాంగ్రెస్ నాయకులది అహంకార ధోరణి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్

నవతెలంగాణ-టేకుమట్ల

రైతు సంక్షేమమే ధ్యేయంగా భావించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని కాంగ్రెస్ నాయకులు అహంకార ధోరణితో విమర్శించడం సరికాదనిబీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కాంగ్రెస్ నాయకులు తమ స్థాయిని మరిచి అహంకారంతో మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు, ప్రజా సమస్యలపై మాట్లాడాలని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కనీసం ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీటీసీలు ఆది సునీత రఘు, పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, పోతనవెన ఐలయ్య, మాజీ ఎంపీపీ బందుల నరేష్, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్‌యాదవ్, పొన్నం చంద్రయ్య, నేరెళ్ల రామకష్ణ, నిమ్మల స్వామి, గువ్వాడి లక్ష్మణ్, ఎండీ అఫ్జల్, వర్ధాచారి, ఎండీ అక్రమ్‌రెడ్డి, రాజు, బోనాల సతీష్, గొల్లపల్లి రఘు, నరేష్ తదితరులు పాల్గొన్నారు,



ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నాయకులను ఎండగడతాం

నవతెలంగాణ-టేకుమట్ల

ప్రజాక్షేత్రంలోనే బీఆర్ఎస్ నాయకులను ఎండగడుతామని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి అనిల్ అన్నారు. బుధవారం టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గెలవడంపై బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ నాయకులను విమర్శిస్తే ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ ఉనికి లేకుండా చేస్తామని హెచ్చరించారు. ప్రజల కష్టాలను తీర్చే కాంగ్రెస్‌ను, ఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలను విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్, భువనగిరి తిరుపతి, జంగిటి రాజు, యువజన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు క్రాంతి, రామ ధనుష్, పవన్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిఎస్‌జేయూ నూతన కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మాధవరావుపల్లి గ్రామంలో బుధవారం భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు నూతన కమిటీ సభ్యులకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,సంయుక్త కార్యదర్శి కడపాక రవి,కోశాధికారి శేఖర్ నాని,ఈసి మెంబెర్ కె.దేవేందర్ తదితరులు ఉన్నారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అప్పం కిషన్, కొత్త వెంకన్న,సుంకరి సుధాకర్ రెడ్డి,ఓద్దుల విజయ అశోక్ రెడ్డి,మామిడాల విజయ్, తేలు కుమారస్వామి వున్నారు.



పోషకాహార లోపం వల్లే కంటి సమస్యలు

ములుగు డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్‌రావు

నవతెలంగాణ-ములుగు

పోషకాహార లోపం వల్ల కంటి సమస్యలు ఏర్పడతాయని విద్యార్థులు మంచి పోషకాహారాలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం పాఠశాల విద్యార్థులకు, ఐ రీ- స్క్రీనింగ్‌కు వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల కంటి సమస్యలు ఏర్పడతాయని అందుకు ఆకుకూరలు ,గుడ్లు ,పాలు మాంసకృత్తులతో పాటు పసుపు రంగు గల పండ్లను, ఎక్కువగా తీసుకోవాలని, అప్పుడే కంటి సమస్యలు రాకుండా ఉంటాయని అవగాహన కల్పించారు. అంతేగాక ఎక్కువ కాలం టీవీల ముందు గడపకూడదని, సెల్ ఫోన్లను వాడకూడదని పాఠశాల విద్యార్థులకు సూచించారు. ములుగు జిల్లాలో ఒకటి రెండు దఫాలలో ప్రతి పాఠశాల విద్యార్థులకు కంటి సమస్యలపై స్క్రీనింగ్ చేశామని ,అందులో 1427 పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించమని, వీరికి రోజుకు 100 విద్యార్థుల చొప్పున ఆర్బిఎస్కే వాహనాల ద్వారా స్కూళ్లకు పోయి పాఠశాల విద్యార్థులను తోలుకొని కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించి అద్దాల కొరకు ఆర్డర్లు చేస్తున్నామని తెలిపారు. స్కూల్ విద్యార్థుల కంటి రీబి స్క్రీనింగ్ పరీక్షలను, నిర్దేశించిన కాలంలో , నిర్దిష్టమైన ప్రణాళికలతో, సిబ్బంది సమన్వయంతో పనిచేసి, స్కూల్ విద్యార్థుల ఐస్క్రీం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ కంటి వైద్య నిపుణులు డాక్టర్ .ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఆర్బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రణధీర్ మాత సంరక్షణ, పోషకాహార ప్రోగ్రాం అధికారి డాక్టర్. శ్రీకాంత్, డాక్టర్ ఆప్రిన్ ,ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ .నరహరి ఆర్బిఎస్ కే వైద్యాధికారులు డాక్టర్. శ్రీనివాస్ డాక్టర్. మల్లికార్జున్ డాక్టర్. శ్రీలత డాక్టర్. జయప్రద డాక్టర్. సుజాత డాక్టర్. సప్న డాక్టర్. వెంకటేష్ డాక్టర్. ప్రత్యూష ఆప్తాలిమిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్ రెడ్డి, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.



30ఏండ్లు పైబడిన వారికి మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్లపై పరీక్షలు

30 సంవత్సరాలు పైబడిన వారందరికీ మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్లపై పరీక్షలు నిర్వహించాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ గోపాల్ రావు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్స్, ఎన్హెచ్ఎం డిస్టిక్ డాటా మేనేజర్తో, అసంక్రమిక వ్యాధుల ప్రత్యేక డ్రైవ్ గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్లి హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కార్యకర్తలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు బుదవారం జూమ్- మీటింగ్ నిర్వహించారు. ఈ నెల 20 నుండి మార్చి 31 (40) రోజులలో అసంక్రమిత వ్యాధులైన మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్లపై 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్యము, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రణధీర్ ఎన్‌సిడి కోఆర్డినేటర్ రెడ్డి, డిస్టిక్ డాటా మేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

జాతీయ నాణ్యత ప్రమాణాల అసెస్మెంట్ సందర్శన

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ పరిధిలోని జవహర్‌నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల అసెస్మెంట్ ను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు బుధవారం సందర్శించారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వల్ల ,రోగి భద్రత, మెరుగైన వైద్య సేవలు తో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం యొక్క సదుపాయాలు, మౌలిక వసతులు, మెరుగవుతాయని, దాని ద్వారా ప్రజలకు నాణ్యత తో కూడిన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసెస్మెంట్కు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో సమన్వయంతో పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ , డిపిఓ చిరంజీవి, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ డాక్టర్. సంఘమిత్ర డాక్టర్ చందన, పిహెచ్ఎన్, శోభ సూపర్వైజర్ పుష్పకుమారి, ఆరోగ్య కార్యకర్త ఫాతిమా, ఫార్మసిస్ట్, స్వర్ణలత పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

మహా శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో మహాశివరాత్రి వేడు కలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఇరిగేషన్,మత్స్య, విద్యుత్, ఆబ్కారీ, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహా శివరాత్రి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయాలను దర్శించుకునే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రమైన తాగునీటి సరఫరా, వైద్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. భద్రతపై ప్రత్యేక దష్టి పెట్టాలని, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. కుంభాభిషేకం మహోవాల్లో పారిశుధ్య కార్యక్రమాలు బాగా చేశారని సంబంధిత శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున మన డిపో నుండే కాకుండా ఇతర డిపోల నుండి అధికంగా బస్సులు నడపాలని డిఎంకు సూచించారు. సింగరేణి సంస్థ ద్వారా రెస్క్యూ టీము ఏర్పాటు చేయాలని తెలిపారు. పండుగ రోజుల్లో 48గంటలు మద్యం విక్రయాలు నిలుపుదల చేయాలని, పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆబ్కారీ అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులు బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభిషేకం దర్శన సమయంలో భక్తులు క్రమ పద్ధతి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాలయాన్ని విద్యుద్దీ కరణ, పూలతో ముస్తాబు చేయాలని దేవస్థానం అధికారులకు సూచించారు. వాహనాలు క్రమబద్దీకరణకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసి నిర్దేశించిన ప్రాంతంలో భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అనంతరం మహా శివరాత్రి గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సింగరేణి జీఎం రాజేశ్వరరెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హార్ నాయక్, మత్స్య శాఖ అధికారి అవినాష్, దేవస్థానం ఈఓ మహేష్ అధికారులు పాల్గొన్నారు.



టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్

టాలెంట్ టెస్ట్ కరపత్రాన్ని ఆవిష్కరించిన డీఈవో

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్ టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్‌లు పులుపునిచ్చారు.బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ కరపత్రాలు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐగా అనేక కార్యక్రమాలు చేస్తూ విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తుందని, ప్రతి సంవత్సరం టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం చాలా మంచి కార్యక్రమని కొనియాడారు. అనంతరం ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించే టెన్త్ టాలెంట్ టెస్ట్ రాసిన విద్యార్థులను మండలం నుండి పదిమందిని ఎంపిక చేసి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధంగా ఉన్న విద్యార్థులందరికీ ఈ టెన్త్ టాలెంట్ టెస్ట్ రాయడం ద్వారా ఒక అనుభవం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ వికాస్,యశ్వంత్,శ్రావణి, అస్త్ర,అఖిల తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్ని బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించార్చు బుధవారం మండల కేంద్రంలో ఉన్న చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటేష గౌడ్ మాట్లాడుతూ మొఘల్ చక్రవర్తులు ఈ దేశంలో హిందూ దేవుళ్ల గుళ్లను కూల్చుతూ.. హిందూ మహిళలను.. అమ్మాయిలను బలాత్కారం చేస్తూ.. మన హైందవ ధర్మం పైన దాడి చేస్తున్న వేళ.. తల్లి జిజియా బాయ్ ప్రేరణతో పెరిగిన చత్రపతి శివాజీ మహారాజ్ మొఘల్ చక్రవర్తులకు ఎదురు తిరిగి పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య గజనాల రవీందర్ గుండ సురేష్ ఓ బి సి మూర్చ జిల్లా అధ్యక్షులు తిగల జగ్గయ్య బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ కల్వచర్ల కిషోర్, సాద సదానందం, అనుప మహేష్, కుసుంభ సుందర్, కెంసారపు ప్రభాకర్, చింతల రాజేందర్, మహేందర్, బుర్ర అభిజ్ఞ, తదితరులు పాల్గొన్నారు .



టేకుమట్ల : మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టేకుమట్ల చౌరస్తాలో శివాజీ జయంతి ఉత్సవాలకు హాజరైన గ్రామ అధ్యక్షుడు వరికల కిష్టారావు చత్రపతి శివాజీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, గుణిగంటి మహేందర్, పొలాల సర్వోత్తమ్‌రెడ్డి, ఆది రఘు సునీత, కోడగాని మహేందర్, మోకిడి రాజు, అల్ల నాగేందర్, తలగంపల రాజమల్లు, కౌడగాని నవీన్, వంగ నరేష్, ఇలవేన రాజేందర్, మందల రాజు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని అంబటిపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శివాజీ సైనికులంతా మెడిగడ్డ అంబేద్కర్ విగ్రహం నుండి శివాజీ శోభ యాత్ర బైకు ర్యాలీని నిర్వహించారు. శివాజీ త్యాగాలను వారి యుద్ధ పరాక్రమాలను వర్ణి చేస్తూ నినాదాలతో శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

మాదక ద్రవ్యాలపై ప్రత్యేక నిఘా

సీఐ బండారి కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం


మాధకద్రవ్యాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు సీఐ బండారి కుమార్ తెలిపారు. అందులో భాగంగా మండల కేంద్రంలో ని కిరాణా, పాన్ దుకాణాలో బుధవారం స్నేపర్ డాగ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు విక్రయించిన,సేవించనా చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.ఈ తనిఖీల్లో ఎస్సై తిరుపతి రావు,పోలీసులు పాల్గొన్నారు.

ఉదిత్ రాజ్‌ను కఠినంగా శిక్షించాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌వర్మ

నవతెలంగాణ-ములుగు

బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉధిత్‌రాజ్ కఠినంగా శిక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఉదిత్‌రాజ్ విలేకరుల సమావేశంలో బహిరంగంగా అకారణంగా మాయావతి తల తీసెయ్యాలని మాట్లాడటం యావత్తు దేశంలోనీ 85 శాతం ఉన్న బహుజనులను, మహిళలను అవమానించడమేనని రాజశేఖర్‌వర్మ ఆరోపించారు. గతంలో బిజెపి నాయకుడు కూడా ఇలాగే మాయావతిని అవమాన పరిచేలా మాట్లాడారని ఆయన అన్నారు.2018లో నాటి బీఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు జై ప్రకాశ్ సింగ్ రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తక్షణమే మాయావతి అతనిని బీఎస్పీ నుండి సస్పెండ్ చేసిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌కు ఏ మాత్రం చిత్త శుద్ధి వున్నా ఉద్ధిత్‌రాజ్‌ను కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి పసులాది ముకేష్, మండల నాయకులు రమేష్, లడ్డు, సాగర్, మహేందర్ పాల్గొన్నారు.



మొక్కజొన్న పంట పరిశీలన

రైతులకు అండగా ఏఎన్ ఎస్

నవతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని బర్ల గూడెం పంచాయతీలో మొక్కజొన్న గింజలు రాక నష్టపోయిన రైతులను మాజీ సర్పంచ్ కొరస నర్సింహ మూర్తి వివ రాలను బుధవారం అడిగి తెలుసుకున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో అండగా ఉంటామని హామీనిచ్చారు. నాయకులు కుంజ మహేష్, పాయం రాంబాబు, ప్రవీణ్, పర్శిక సురేష్ మొక్కజొన్న రైతులు ఉన్నారు.



రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

పరిస్థితి విషమించడంతో ఎంజిఎంకు తరలింపు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బోరు నరసాపురం గ్రామంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని పొదుమూరుకు చెందిన బేత నరసింహారావు కుమారుడు బేత సాయి (21) మండలంలోని కొత్తపేటకు చెందిన అతని స్నేహితులు బంటు భాను(18), శివాలతో(18)నవ్ కలిసి తిమ్మంపేట క్రాస్ రోడ్డు నుండి మంగపేట వైపు వస్తున్న క్రమంలో బోరు నరసాపురం గ్రామం వద్ద వారి ముందు వెళుతున్న బస్సును దాటే క్రమంలో ఎదురుగా వస్తున్న కారును ఢీకొన్నారు. ఈ ఘటనలో బైకు పై ప్రయాణిస్తున్న ముగ్గురికి కాళ్లు విరిగి తీవ్ర గాయాల పాలయ్యారు. అక్కడే ఉన్న గ్రామస్తులు వెంటనే 108కి సమాచారం అందించగా వారు ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. గాయపడ్డ వారి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

ఇసుక బకాసురులపై ఉక్కు పాదం

నాలుగు ఇసుక ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తూన్న ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తాసిల్దార్ హేమ తెలిపారు. బుధవారం చిట్యాల మండల రెవెన్యూ కార్యాలయం ముందు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ వెళుతున్న క్రమంలో సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. ఆ ట్రాక్టర్లు పట్టుకుని పరిశీలించగా చిట్యాల మండలం కాల్వపల్లి నుండి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వాటిని చిట్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. తదుపరి విచారించి వారిపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లలో కాల్వపల్లి గ్రామానికి చెందిన మేకల తిరుపతి, జూకల్ గ్రామానికి చెందిన గజనాల మహేందర్, బోయిని రాజయ్య దమ్మన్నపేట, ఎర్రవేణి లలిత కాల్వపెల్లి గ్రామాలకు చెందిన యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరిమిషన్లు అనుమతులు పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కేసు చేసునన్నట్లు హెచ్చరించారు.




నరేందర్‌ను మెజారితో గెలిపించాలి

ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-కాళేశ్వరం

కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి వూటకూరిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసుకొని అత్యధిక మెజారితో గెలించాలని ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం కాళేశ్వరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి హరిత హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు దావోస్ పర్యటనలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో 50వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. నరేందర్‌రెడ్డి కూడా 29ఏండ్లుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు స్థాపించి ఎందరో విద్యార్థులకు భవిష్యత్తునిచ్చారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జిల్లా కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి,మండల కార్యదర్శి మెంగాని అశోక్, మాజీ ఎంపిటిసి మమత నాగరాజు,నాయకులు మధుసూదన్,సత్యనారాయణ, శివరాజు,గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ ఉన్నారు



రాష్ట్ర ట్రేడ్ చైర్మన్‌కు ఘన సత్కారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఓ శుభ కార్యక్రమానికి హాజరయ్యారు. ట్రేడ్ చైర్మన్ పదవి చేపట్టిన నేపథ్యంలో తాడిచెర్లకు మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా ప్రకాష్‌రెడ్డికి తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్‌రావు, తాడిచెర్ల మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్‌రావు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, సురేష్‌రావు, ఇందారపు చెంద్రయ్య, కిషన్‌నాయక్, ఆర్ని ఉదయ్, బొబ్బిలి రాజుగౌడ్, సత్యనారాయణ, బొబ్బిలి నరేశ్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం ఫిబ్రవరి 20, 2025 www.navatelangana.com

మల్లికార్జునస్వామి యూత్ ఆధ్వర్యంలో

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి



చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం శ్రీ మల్లికార్జున స్వామి యూత్ అధ్యక్షుడు వల్లంల రాజేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వల్లంల రాజేందర్, చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ.. ముస్లిం రాజా పరిపాలనలో హిందువుల పట్ల మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై చత్రపతి శివాజీ చూపిన చొరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమే అని అన్నారు. నీటికైనా కులమతం భేదం లేకుండా చత్రపతి శివాజీ మహారాజ్ ఆలోచనలతో నేటి యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు జక్కుల రవి, పింగిలి శ్రీనివాస్, బేతమల్ల చంద్రయ్య, పోలేపల్లి వెంకటేశ్వర్లు, కాన్సాని ప్రభాకర్ రెడ్డి, బూర రాజేష్, గొలుసుల సతీష్ తదితరులున్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగే గ్రామానికి చెందిన పొలంపల్లి బిక్షపతి సతీమణి పోలంపల్లి నీలమ్మ ఇటీవల గుండెపోటుతో చనిపోగా వారి నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బుధవారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సాగరసంగం జిల్లా ప్రెసిడెంట్ దేవునూరి చంద్రమౌళి, చల్లగరిగే హైస్కూల్ విద్యా కమిటీ మాజీ చైర్మన్ కనుకుల ప్రభాకర్, సాగర సంగం జిల్లా కోశాధికారి పొలంపల్లి సుధాకర్, సాగర సంగం గ్రామ అధ్యక్షులు పొలంపల్లి అనిల్, కాటిపెల్లి సదానందం, కొల్లూరి రాకేష్, పొలంపల్లి రాజు, పొలంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

20మందికి సీఎం సహాయ నిధి చెక్కులు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని నిరుపేద కుటుంబాల చెందిన వారు అనారోగ్యానికి గురై మంత్రి శ్రీధర్‌బాబును తమను ఆదుకోవాలని విన్నవించుకోగా 20మందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్టు మంత్రి వ్యక్తిగత పిఏ చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు.కంబాల రామక్క, బినికి గౌరక్క, తులసి విజయ, పీక వెంకటయ్య, గుండా సడవలి, పొలం సమ్మక్క, నూక రమాదేవి, దాసరి వెంకన్న, సల్ల సమ్మక్క, పీక రాజేందర్, ఒడేటి పెద్దలచ్చిరెడ్డి, ఆకుల లక్ష్మి శ్రీరాముల సాయికిరణ్, చౌదరి రాజక్క, కావేరిపద్మ, సల్లా సరోజన, గుజ్జుల సిద్దు, ఎం నర్సింగరావు, ముత్యాల జయలక్ష్మి, ముత్యాల జయలక్ష్మిలకు చెక్కులు మంజూరైనట్టు మంత్రి పీఏ చంద్రశేఖర్ తెలిపారు.

ఇసుక క్వారీలు అక్రమంగా వసూలు చేసిన సొమ్ము రికవరీ చేయాలి

రికవరీ చేయకుంటే టెండర్లు రద్దు చేయాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీ యజమాన్యాలు ఇప్పటి వరకు వసూలు చేసిన సొమ్మును రికవరీ చేయాలని, లేకుంటే వారి టెండర్లను రద్దుచేసి యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురే ష్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదవాళ్లు



చిన్న తప్పు చేస్తే అధికారులు కఠిన శిక్షలు వేస్తున్నారు కానీ, ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం చేస్తూ కోట్లల్లో దండుకొని తిరుగుతున్న వారిని విచారణ నామమాత్రం కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇసుక క్వారీలో కోట్లాది రూపాయలను అక్రమంగా వసూలు చేసి సొమ్ము చేసుకున్నారని, వసూళ్లకు పాల్పడిన క్వారీ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

సామాన్యుల వద్దకే న్యాయసేవలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సామాన్యుల గుమ్మం వద్దకే న్యాయసేవలు తీసుకెళ్లడంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చొరవ తీసుకుంటుందని డిప్యూటీ,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ, జి. ప్రియాంక తెలిపారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి గ్రామ చౌరస్తాలో ప్రజలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ వ్యాన్‌లో వేశాలపల్లి చేరుకున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ బృందం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనకబడిన నిమ్న కులాల వారికీ, మహిళలకు, వయో వృద్దులకు ఉచిత న్యాయ సహాయం అందించడమే జిల్లా న్యాయసేవాధికార సంస్థ లక్ష్యమని తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో మార్చి 08న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించబడతాయని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి మండల డిటిఎఫ్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.టి. గోవర్ధన్ అధ్యక్షత వహించగా మండల ఎన్నిక అధికారిగా జోనల్ నిర్మాణ బాధ్యులు గట్ల శ్రీనివాసరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి పాత కమిటీని రద్దుచేసి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఆమోదింప చేశారు. డీటి భూపాలపల్లి మండల కొత్త శాఖ అధ్యక్షులుగా జి .అపర్ణ జెడ్‌పిహెచ్ఎస్ జంగేడు,ప్రధాన కార్యదర్శిగా టి. గోవర్ధన్ ఎంపీపీ ఎస్ సుభాష్ కాలనీ,ఉపాధ్యక్షులుగా జె నరేష్ ఎంపీపీ ఎస్ చల్లూరు పల్లి,బి. మౌనిక ఎంపీపీ ఎస్ పకీరు గడ్డ,ఈ.జంపయ్య జెడ్ పి హెచ్ ఎస్ జంగేడు.కార్యదర్శులుగా కే. శ్రీధర్ రెడ్డి ఎంపీపీ ఎస్ ఎం కొత్త పల్లి,కె. రాజు ఎంపిపిఎస్ గంద్రపల్లి,కె.ప్రశాంత్ కుమార్ ఎంపియుపిఎస్ గుడాడ్ పల్లి, ఎం. రామకష్ణ జెడ్ పిహెచ్ఎస్ భూపాలపల్లి జిల్లా కౌన్సిలర్స్‌గా సిహెచ్. అశోక్, ఎస్. వీరన్నసిహెచ్. సుదర్శన్,ఏ .జయ ప్రకాష్,ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఏ. రవి (మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్),సభ్యులు గా వి. విష్ణుమూర్తి,ఎం. రమేష్ కుమార్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల యాన్యువల్ స్పోర్ట్స్ డే

నవతెలంగాణ-మహబూబాబాద్



శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు భీమవరం ఎంతో కోలాహలంగా స్పోర్ట్స్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన స్పోర్ట్స్ డే కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కషి విజ్ఞాని కేంద్రం మల్యాల శాస్త్రవేత్త ప్రశాంత్ కుమార్ ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థుల ఆటల పోటీలను ప్రారంభిస్తూ విద్యార్థి దశనుండే చక్కటి ఆటల పోటీలు నిర్వహిస్తూ వారి ఫిజికల్ ఫిట్నెస్ పెంపొందించేలా కషి చేస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యాన్ని ప్రశంసించారు కేవలం తరగతి నాలుగోడల మధ్య బోధన మాత్రమే కాకుండా విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి ఇటువంటి ఆటలు పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దఢత్వం కలిగి ఉంటారని కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మధు మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి తోడ్పడుతుందని దానికి ఈ ఆటలు పోటీలు ఒక ఉదాహరణగా చెప్పవచ్చని ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల ఆటలు పోటీల్లో పాల్గొని ప్రథమ ద్వితీయ తతీయ స్థానాలను కైవసం చేసుకుని ఆనందాన్ని వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ కష్ణ గౌతమి, ఇంచార్జ్ షహనాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నాంపెల్లి మధు (35) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఐనవోలు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మధు బుధవారం హసన్‌పర్తిలో చదువుతున్న కూతురుని చూసి ఇల్లంద వైపు తిరిగి వస్తుండగా ఐనవోలు మండలం పంథిని శివారులో ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.



స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సంఘటన డివిజన్లో జరిగింది వారు 1996-97 సంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు వారి తరగతికి చెందిన స్నేహితుడు చిన్ననాటి మిత్రుడు భూతం నాగయ్య అనారోగ్యంతో బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకుని వాట్సఅప్ గ్రూపు ద్వారా స్పందించి ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ సహాయంగా రూ.11వేల ఆర్థిక సహాయం అందజేశారు. సాయం చేసిన వారిలో కాశమల్ల అశోక్, కాగిత శ్రీను, పాశం అశోక్, ఆకుతోట అశోక్, మల్యాల యాకేందర్, భీమయ్య, కొయ్యడి సుధాకర్ , కర్ణాకర్ ,లెనిన్, శ్రీను తదితరులు ఉన్నారు.



హామీల అమలు కోసం సీఎం రేవంత్‌రెడ్డికి ఉద్యమకారుల పోస్టు కార్డులు

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారులు పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా బుధవారం స్థానిక పోస్ట్ ఆఫీస్‌లో సియం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులను పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కోమరాజు జగదీష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తామని వాగ్దానం చేసిన 250 గజాల ఇట్టి స్థలం, ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులు, పెన్షన్ 25 వేల రూపాయలు, గుర్తింపు కార్డులు, బస్ పాస్,రైల్వే పాస్ హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమలో జిల్లా మండల నాయకులు జి. సక్రు, శివాజీ,జడ సత్యనారాయణ,షేక్ జానీ, నాగచారి, రవి, సురేందర్, సునీత, మల్లి బాబు,యాకూబ్ పాషా, శ్రీను పాల్గొన్నారు.

8
నవతెలంగాణ
వరంగల్
గురువారం | ఫిబ్రవరి 20, 2025 | www.navatelangana.com

ప్రహరీ గోడలు లేని ప్రభుత్వ పాఠశాలలకు వెంటనే మంజూరు చేయాలి

- ఎన్‌హెచ్‌ఆర్‌సీ మండల ఇన్‌ఛార్జ్ జయరాజ్

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రహరీ గోడలు లేని ప్రభుత్వ పాఠశాలకు వెంటనే మంజూరు చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పర్వతగిరి మండల ఇన్‌ఛార్జ గారె జయరాజ్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ప్రహరీ గోడలు లేని ప్రభుత్వ పాఠశాల ఆవరణలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులు అందరూ తీసుకోవాలని కోరారు. మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాలలు తయారవుతున్నాయని, పాఠశాలల ఆవరణలు దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థులు తయారయ్యే పవిత్ర స్థలమని, వాటిని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. సాయంత్ర వేళల్లో పాఠశాల ఆవరణలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి పోలీస్ శాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. అ ప్రహరీ గోడలు లేని ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరి గోడలను నిర్మించే విధంగా ప్రభుత్వం, సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. అలాగే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

పరీక్షల ఒత్తిడిపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-పర్వతగిరి



పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గరపడుతున్న వేళ కొందరు విద్యార్థినివిద్యార్థుల్లో ఆందోళనలు, మానసిక ఒత్తిడులు పెరగడంతో వారి పరీక్షా ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని రిటైర్డ్ ప్రిన్సిపాల్, బీఎస్‌సీ కెమిస్ట్రీ పాఠ్య పుస్తక రచయిత, ప్రముఖ కాలమిస్టు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులతో "పరీక్షల ఒత్తిడిని అధిగమించడం ఎలా ?" అనే అంశంపై అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం పాక రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ మడత భాస్కర్ తో పాటు 75 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం హెచ్ ఎం పాక రమేశ్‌బాబు మాట్లాడుతూ పర్వతగిరి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరిన డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి లాంటి ఎందరో నేటి విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్నారని కొనియాడారు. పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఈనెల రోజులు చాలా కీలకమని, సమయాన్ని వృధా చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి రచించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి హెచ్‌ఎం చేతుల మీదుగా అందించారు. అనంతరం పిల్లలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలోని శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణంలో భాగంగా శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ కి గోపనపల్లి వాస్తవ్యులు కీ.శే. వర్కాల నర్సమ్మ-సాయిలు జ్ఞాపకార్థం వారి కొడుకు కోడలు సదానందం-వరలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి రూ.5,116 విరాళంగా అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన కీ.శే లు నాంపల్లి మల్లయ్య జ్ఞాపకార్థం వారి భార్య లచ్చుమ్మ కొడుకులు, కోడల్లు స్వామి - మంజుల, మధు-లలిత, రఘు-రాధికలు రూ.5,116 లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.

కార్మిక ఉద్యమానికి లింగన్న సేవలు మరువలేనివి

ఐఎఫ్‌టీయూ, ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



విప్లవ కార్మిక ఉద్యమానికి కామ్రేడ్ లింగన్న చేసిన సేవలు మరువలేనివని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అన్నారు. బుధవారం కాశిబుగ్గ జంక్షన్‌లో ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకుడు కామ్రేడ్ కూరపాటి లింగన్న ప్రథమ వర్ధంతి వేడుకలను ఐఎఫ్‌టీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దయాకర్ మాట్లాడుతూ లింగన్న చిన్నతనం నుండే విప్లవ భావాలు కలిగి ఉండేవాడని, తాను ఆజంజాహీ మిల్లులో ట్రైపిస్టుగా పనిచేస్తూనే నగరంలో బీడీ ప్రింటింగ్, బైండింగ్ వర్కర్స్ హమాలీ కార్మికులతో సంఘాలు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. లింగన్న ఆశయ సాధన కోసం అందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో న్యూడెమోక్రసీ, ప్రజాసంఘాల నాయకులు బండి కోటేశ్వర్ రావు, రాచర్ల బాలరాజు, ఇనుముల కృష్ణ, గంద్రాతి హరికృష్ణ, డాక్టర్ కొనతం కృష్ణ, గంజి సాంబయ్య, పెరుమళ్ళ లక్ష్మణ్, సురేష్, స్వామి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

శివాజీని మతానికి పరిమితి చేయడం సిగ్గుచేటు

- పూలే వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్

నవతెలంగాణ-కాశిబుగ్గ



చత్రపతి శివాజీని కొంతమంది వ్యక్తులు ఒక మతానికే పరిమితం చేయడం సిగ్గుచేటని మహాత్మ పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్ అన్నారు. బుధవారం నగరంలోని రంగశాయిపేట సెంటర్‌లో శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను మూమెంట్ ట్వంటీ వన్ జిల్లా కన్వీనర్ మైదం సంజీవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కేడల ప్రసాద్ మాట్లాడుతూ సుమారు 400 ఏళ్ల క్రితం జన్మించిన శివాజీ మతోన్మాదం తెచ్చి మీరిపోతున్న కాలంలో దుష్ట శిక్షణకై చిన్నవయసులోనే ఖడ్గం చేతబూని మతోన్మాదంపై యుద్ధం చేసిన గొప్ప వీరుడన్నారు. శివాజీని నేటితరం ఒక కులానికో మతానికో పార్టీకో సంబంధించిన వ్యక్తి అనడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో మైదాం అశోక్, బీఎల్ఎఫ్ జిల్లా ఇన్‌ఛార్జ్ అయిత నగేష్ నాయకులు, ఉసిల్లా కుమార్, గద్దల దయాకర్, మదీనా రబ్బాని, మనోహర్, చంద్రశేఖర్, రవి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలో ఉర్సు కరీమాబాదులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు బుధవారం మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ డిక్షన రీలలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మీ నేస్తం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆకు లపెల్లి యాకోబు మాట్లాడుతూ విద్యా ర్థులు భవిష్యత్తులో మంచి క్రమశిక్షణ కలిగిన పౌరులుగా సమాజానికి సేవలు అందించాలన్నారు. సమాజంలో మంచి వ్యక్తిగా ఉన్నత భావాలతో జీవించాలని కోరారు. ఈకార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయప్రకాష్, ఉపాధ్యాయులు భిక్షపతి, ప్రసాద్, భాగ్యలక్ష్మి, ఉమా కుమారి, సంధ్యారాణి, సుకన్య, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ, గిరిజన వసతి గృహాల్లో.. అదనపు కలెక్టర్ తనిఖీ..



- చెన్నూర్ గిరిజన బాలుర వసతి గృహంలో బస

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిలో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంతో పాటు బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, చెన్నూర్‌లో గల గిరిజన బాలుర వసతి గహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ బుధవారం రాత్రి సందర్శించి పరిశీలించారు. వసతి గృహాల సందర్శన కార్యక్రమంలో భాగంగా వసతి గృహాలను సందర్శించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం అద్దె భవనం కావడంతో విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని హాస్టల్ అధికారి రామ నర్సయ్య అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించిన అదనపు కలెక్టర్ వసతి గృహంలో వార్డెన్‌తో పాటు సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డెన్‌తో సహా సిబ్బందికి షోకాజ్ నోటీసులు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. చెన్నూర్‌లో గల గిరిజన బాలుర వసతి గహాన్ని సందర్శించి విద్యార్థులతో వివరాలు తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ చెన్నూర్ గిరిజన వసతి గృహానికి వెళ్లేసరికి అందుబాటులో విద్యార్థులు లేకపోవడంతో హాస్టల్ వార్డెన్‌ను మందలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యార్థులను బయటకి పంపరాదని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఉద్యోగం ఊడుతుందని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండటంతో ఆల్‌ఇన్‌వన్‌లను అందించాలని గిరిజన వసతి గృహం విద్యార్థులు అదనపు కలెక్టర్‌ను కోరారు. స్పందించిన కలెక్టర్ లయన్స్ క్లబ్ బాధ్యులు ఎర్రబెల్లి రాఘవరావుతో ఫోన్‌లో మాట్లాడి ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేయాలని కోరారు. చెన్నూర్ గిరిజన వసతి గృహం సమీపంలోలో లెవెల్ కల్వర్టు ఉండటంతో వర్షాకాలంలో ఇబ్బందిగా ఉంటుందని విద్యార్థులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అదనపు కలెక్టర్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యసాధన కోసం కష్టపడి చదవాలని సూచించారు. అపరిచితులను హాస్టల్లోకి ప్రవేశించకుండా నివారణ చర్యలు చేపట్టాలని, ఉన్నత శిఖరాలకు చేరేందుకు పదవ తరగతి ఫలితాల్లో పదికి పది జీపీఏ సాధించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం చెన్నూర్ గిరిజన బాలుర వసతి గృహంలో అదనపు కలెక్టర్ తో పాటు తహసిల్దార్, విద్యార్థులతో కలిసి బస చేశారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఆర్‌ఐ రాకేష్, హాస్టల్ అధికారులు రామనర్సయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



ఒలంపియాడ్‌లో.. బాలజ్యోతి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కాశిబుగ్గ

శ్రీనివాస్ రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఒలంపియాడ్‌లో మ్యాథ్స్, సైన్స్ విభాగాలలో కాశిబుగ్గ లోని వివేకానంద కాలనీకి చెందిన బాలజ్యోతి హైస్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించారు. ఈసందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి, ప్రిన్సిపాల్ దేవిక లు విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ చక్రపాణి మాట్లాడుతూ ఇటీవల కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన ఎస్సార్‌ఎఫ్ ఒలంపియాడ్ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డుల కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మోటే మన్విత్‌రావు, మోటె సహర్షలు జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, సీబీఐ ఎసీపీ ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.

సాధన హైస్కూల్‌లో.. ఫుడ్ ఫెస్టివల్..

నవతెలంగాణ-కాశిబుగ్గ



కాశిబుగ్గలోని సాధన హైస్కూల్‌లో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధన హైస్కూల్ కరస్పాండెంట్ కూరపాటి విజయలక్ష్మి, చైర్మన్ కం ప్రిన్సిపల్ కూరపాటి మోహన్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సుమారు 200మంది విద్యార్థులు 160 రకాల పదార్థాలను తమ తమ నివాసాలలో తయారు చేసుకొని పాఠశాలలోని ఎగ్జిబిషన్ స్టాల్‌లో ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టివల్ సందర్శనానికి వచ్చిన తల్లిదండ్రులకు, సందర్శకులకు విద్యార్థులు ఆయా పదార్థాల యొక్క విశిష్టత, వాటి మూలంగా కలిగే లాభాలను వివరించి, ఆహార పదార్థాలను విక్రయించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వడుప్సా వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు ఆడెపు శ్యామ్, కోడెం శ్రీధర్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి బిల్లా రవి, కోశాధికారి ఠాకూర్, జ్ఞానేశ్వర్‌సింగ్, వరంగల్ జోన్ కార్యదర్శి శ్రీనివాస్, సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ అనిల్, కేతన్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ విజయలక్ష్మిలు హాజరై విద్యార్థులను అభినందించారు.

బాలికలు ప్రలోభాలకు లొంగిపోకూడదు

- జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ
- బాలికల హక్కులపై అవగాహన

నవతెలంగాణ-వరంగల్



10 నుండి 19వ వయసు జీవితంలో చాలా కీలకమైనదని ఈవయసులో ప్రేమ, ఆకర్షణ, ప్రలోభాలకు లొంగిపోవద్దని వరంగల్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో వంచనగిరి లోని కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన సదస్సుకు స్పెషల్ ఆఫీసర్ హిమబిందు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వసుధ మాట్లాడారు. కిషోర దశలో బాలికలకు శారీరక, మానసిక భావోద్వేగా మార్పు లు జరుగు తాయని, ఈ మార్పులను అర్థం చేసుకొని, స్థిరత్వం కోల్పోకుండా భావోద్వేగాలను అదుపులో పెట్టుకుని, లక్ష్యం వైపు దూసుకెళ్లాలని చెప్పారు. ఇతరుల నుండి ప్రేమ, ఆకర్షణ, ప్రలోభాల పేరిట చాలా మంది అమ్మాయిలు మోసపోతున్నారు. అలాంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఉంటే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. బాలల సంక్షేమ సమితి సభ్యులు డాక్టర్ ఆకులపల్లి మధు మాట్లాడుతూ విజయాలకు పొంగిపోకుండా అపజయాలకు కుంగిపోకుండా జయాపజయాలను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈకార్యక్రమం లో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది మంద ప్రణయ్ కుమార్, 1098 సిబ్బంది ధారావత్ మౌనిక, ఉమెన్ హబ్ సిబ్బంది జెండర్ స్పెషలిస్ట్ హర్షిత తదితరులుపాల్గొన్నారు.



తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలి

- క్యామ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పాలకుర్తి

స్వయంభూ శ్రీసోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి నిలయం, మహాకవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలం పాలకుర్తి క్షేత్ర అభివృద్ధిని ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు దృష్టిపెట్టి పట్టించుకోవాలని సాహితీవేత్త, ఎంప్లాయిస్ వాయిస్ సంపాదకులు క్యామ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి సోమనాథ ఆడిటోరియాన్ని సందర్శించి పరిశీలించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పాలకుర్తి క్షేత్రం అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని కోరారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పాలకురికి సోమనాథుని పేరు పెట్టే విధంగా ప్రభుత్వం పునరాలోచించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రఖ్యాత నర్తకి అడుసుమల్లి సుజాత, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, దేవస్థాన పంచాంగ కర్త మత్తగజం నాగరాజుశర్మ, దేవస్థానం సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, మేరుగు మధుసూదన్ పాల్గొన్నారు.

కాకతీయుల నిర్మాణ ఆలయాలను కాపాడుకోవాలి

- పీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి
- రూ.25 వేల విరాళం అందజేత

నవతెలంగాణ-రాయపర్తి



కాకతీయుల కాలంలో నిర్మించిన దేవాలయాలు కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడుకోవాలని పీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి, శివపార్వతుల కళ్యాణానికి బుధవారం ఆలయ కమిటీ వారికి రూ.25 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 250 సంవత్సరాలు చరిత్ర కలిగిన శివాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపై తప్పక ఉందన్నారు. మానవ ఆధ్యాత్మిక చింతన కోసం గ్రామాల్లో దేవాలయాలను నిర్మించుకోవడంతోపాటు ఉన్న ఆలయాలను కాపాడుకోవాలని హితవుపలికారు. కొత్త రాయపర్తి శివాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి సహకారంతో వైభవోపేతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ బందెల బాలరాజు, వైస్ చైర్మన్ మాచర్ల ప్రభాకర్, కమిటీ సభ్యులు గాజుల కర్ణాకర్, గారె ఎల్లయ్య, గారె భిక్షపతి, గారె సమ్మయ్య, గారె కుమార్, గారె బాబు, గారె సందీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు..



ప్రజల ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం కృషి

- మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజల ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రైతుల కోసం సాగునీరు, గ్రామాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాలనీలకు తాగునీరు అందే విధంగా పనిచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మైనార్టీ మహిళ నాయకురాలు ఎండీ.సుల్తానా, సీనియర్ నాయకులు దోనికి కొమురయ్య, కుమారస్వామి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, మాజీ సర్పంచ్ వెంకట రామనాయక్, ఎస్సీ సెల్ నాయకులు కనకరాజు, కుమారస్వామి, బొట్ల వెంకన్న, ఉద్యమకారుల మండల అధ్యక్షులు చల్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా సాంబయ్య ఎంక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్

- మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు

నవతెలంగాణ-వర్ధన్నపేట



పజాస్వామ్య రాజ్యానికి పునాదాలు వేసిన గొప్ప నాయకుడు శివాజీ మహారాజ్ అని మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు జక్కి శ్రీకాంత్‌లు అన్నారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా మాదిగ ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్‌లు హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, తల్లి జీజాబాయి ఆశయాలతో రాజ్య పరిపాలన స్థాపించి మాతస్వామ్యాన్ని ప్రజాస్వామ్య రాజ్యాన్ని స్థాపించడంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ క్రియాశీలక పాత్ర పోషించి దేశంలోనే గొప్ప రాజుగా కీర్తి ప్రఖ్యాతలు కావించాడని, శూద్రుడైనటువంటి శివాజీ మహారాజ్ రాజ్యాన్ని స్థాపించడం అనేది ఆనాటి రోజులలో బహుజన రాజ్య స్థాపన పితామహుడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల మహాశ్రీ, మహేష్, ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు వీరెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, శ్రీనివాస్, రమేష్, రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

చాడ మరియా సురేఖకు సన్మానం



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గంలో అత్యధికంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించడంలో మొదటి స్థానంలో నిలవడంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చాడ మరియాసురేఖను టీడీపీ నేతలు సన్మానం చేశారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కిని నరసింహులు, పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, భూపాల్‌రెడ్డి, జాతీయ క్రమశిక్షణ కమిటీ నాయకులు, బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ నాయకుల అజ్మీరా రాజునాయక్, జీవీ నాయుడు చేతులమీదుగా ఎన్టీఆర్ భవన్‌లో చాడ మరియాసురేఖకు సన్మానం చేయడంతో స్థానికులు కొనియాడారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- తహసీల్దార్ టి.వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి మంచి ఫలితాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి సూచనలు చేశారు. మండలంలోని కొంకపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అభ్యాస దీపిక పుస్తకాలను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేయాలని, తల్లిదండ్రులు కన్న కళలను నెరవేర్చాలని, అలాగే చదువుతున్న పాఠశాలకు మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎ.భిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడు మృతి..

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లెడ గ్రామా నికి చెందిన ముంజాల స్వామి (48) అనే కల్లు గీత కార్మికుడు బుధవారం సాయంత్రం వృత్తిలో భాగంగా రోజువారిగానే వెళ్లి కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో పై నుండి ప్రమాదవశాత్తూ జారిపడి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రభుత్వం మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని స్థానికులు కోరుతున్నారు.